# గుంటూరు వార్త

## భద్రతా బందోబస్తు ఏర్పాట్ల పై
# సమీక్షా సమావేశం

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో భద్రతా, బందోబస్తు ఏర్పాట్లపై శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర పోలీస్ రఘు రామరాజు, రాష్ట్ర డీజీపీ హరిష్ కుమార్ గుప్తా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, శాసనమండలి చీఫ్ మార్షల్ ఎ.



ఉన్నతాధికారులతో పాటు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హాజరయ్యారు.నేటి నుండి ప్రారంభమవుతున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ,బందోబస్తు ఏర్పాట్లపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ మురళి, శాసనసభ చీఫ్ మార్షల్ వి. గణేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ఇతర సంబంధిత శాఖల అధికారులు కూడా సమావేశంలో హాజరై, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో నిర్వహించాలని స్పీకర్ సూచించారు.

## నేటి నుండి శ్రీ వారాహి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు

**కొల్లిపర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కొల్లిపర మండలంలోని కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వారాహి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత కోటి కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందని మంగళవారం నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వాముల వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో



జరుగుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# సైబర్ భద్రత పై అవగాహన పెంపొందించుకోవాలి

### సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టరును విడుదల చేసిన కలెక్టర్

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** సేఫర్ ఇంటర్నెట్ డే 2026 సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ బృందం సమక్షంలో మహత్తరమైన సేఫర్ ఇంటర్నెట్ డే 2026 పోస్టర్‌ను సందేశాలు పోస్టర్ లో ఆకర్షణీయంగా ముద్రించడం



విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్నెట్ బాధ్యతాయుత వినియోగంపై అవగాహన పెంచే జరిగిందన్నారు. సేఫర్ ఇంటర్నెట్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో రెండవ మంగళవారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అవగాహన దినోత్సవం అన్నారు. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం ఇంటర్నెట్‌ను సురక్షితంగా, బాధ్యతాయుతంగా, సానుకూలంగా వినియోగించాలనే అవగాహనను ప్రజల్లో పెంపొందించడమేనని తెలిపారు. ఇంటర్నెట్ వలన విద్య, సమాచార మార్పిడి, వ్యాపారం వంటి అనేక లాభాలు ఉన్నప్పటికీ, సైబర్ మోసాలు, డేటా చోరీ, ఆన్‌లైన్ వేధింపులు, ఫేక్ న్యూస్ వంటి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సేఫర్ ఇంటర్నెట్ డే ద్వారా ముఖ్యంగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, వ్యక్తిగత సమాచారాన్ని ఎలా కాపాడుకోవాలి, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఎలా ఉపయోగించాలి వంటి అంశాలపై కార్యక్రమాలు, శిక్షణలు, పోస్టర్ విడుదల, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా సమాచార అధికారి పి.మోహనా రాగిణి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త,జనసేన నేత మృతికి
# మంత్రి మనోహర్ నివాళి

**తెనాలి టౌన్, ఫిబ్రవరి10(ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త,మాజీ పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు కీ.శే భావన రామచంద్రరావు (బి.ఎస్.ఆర్ రాము) వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, రామచంద్ర రావు మృతి తెనాలి పారిశ్రామిక రంగానికి తీరని లోటని, సమాజసేవలో రాజకీయ



అనారోగ్యంతో మరణించటం పట్ల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా మంగళవారం, పట్టణం లోని బాలాజీరావుపేటలో దివంగత భావన రామచంద్ర రావు (బిఎస్ఆర్ రాము) ఇంటికి చేరుకుని,ఆయన భౌతికకాయానికి పూలమాలలు రంగంలో,రాము చేసిన సేవలు చిరస్మరణీయ మని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు.ఈకష్ట సమ యంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మంత్రి వెంట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## పైపు లైన్ మరమత్తుల పనులు
## గడువు కంటే ముందే పూర్తి



**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** గుంటూరు నగరానికి ప్రధాన తాగు నీరు సరఫరా చేసే తక్కెలపాడు హెడ్ వాటర్ వర్క్స్ కు వీటిని సరఫరా చేసే పైపులకు సీతానగరం వద్ద ఏర్పడిన లీకుల మరమ్మత్తు పనులు గడువు కంటే ముందే ఇంజనీరింగ్ అధికారులు పూర్తి చేశారు. పనిలో పనిగా తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ లో కూడా అక్కడక్కడ ఏర్పడిన లీకులకు సైతం మరమ్మత్తులు చేసి పనులు పూర్తి చేసినట్టు అధికారులు వెల్లడించారు. నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశాల మేరకు ఈ పనులను ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఇంచార్జి ఈ ఈ కళ్యాణ్ రావు లు ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహించారు. నిర్దేశించిన గడువు కంటే ముందే పనులు పూర్తి చేసి నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు సరఫరా చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు సిద్ధమైనట్టు తెలిపారు.

## సమన్వయంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు
# విజయవంతం చేద్దాం

### ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్



గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : గుంటూరు జిల్లా శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈనెల 12వ తేదీ నుండి 19వ తేదీ వరకు అత్యంత వైభవంగ శ్రీ స్వామివారి మహాశివరాత్రి ఉత్సవ పర్వదినమున అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేస్తామని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల





సమావేశంలో గోగినేని లీలా కుమార్ మాట్లాడుతూ 12వ తేదీ గురువారం ఈ కళ్యాణ బ్రహ్మోత్సవములు శైవాగమ ప్రకారముగా పాంచ హినిక దీక్షతో శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా విగ్నేశ్వర పూజ పుణ్యాహవాచనము పంచగవ్య ప్రాసన దీక్ష ధారణ అంకురారోహణ అగ్ని ప్రతిష్టాపన అఖండ దీపారాధన నిత్యబలిహరణ ప్రతినిత్యము స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు శ్రీ భ్రమరాంబ అమ్మవారి కి సహస్రనామ కుంకుమార్చనలు నిత్యం విశేషంగా నిర్వహించబడునని తెలిపారు 12వ తేదీ గురువారం శ్రీ భ్రమరాంబ దేవి శ్రీ మల్లేశ్వర స్వామి వార్లను పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెను చేయడం జరుగుతుందని తెలిపారు 13వ తేదీ శుక్రవారం అమ్మవారు శ్రీ వన దుర్గ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు 14వ తేదీ శనివారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినమున శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణకవచాలాంకృత గా భ్రమరాంబ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు 16వ తేదీ సోమవారం భ్రమరాంబ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు 17వ తేదీ మంగళవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు 18 వ తేదీ బుధవారం అమ్మవారిని విశేష అలంకారములతో అలంకరించడం జరుగుతుందని తెలిపారు 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ పునః నిర్మాణ దాతలు కొల్లిపర వంశస్థులచే శ్రీ స్వామి అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడతాయని తెలిపారు మహాశివరాత్రి కళ్యాణ వ్యాఖ్యాతగా పుల్ల బోట్ల వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారని తెలిపారు 18వ తేదీ స్వామివారు అశ్వవాహనముపై ఘనంగా గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఉత్తర భాగమున గల తటాకమునందు అత్యంత వైభవంగా తెప్పోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు శ్రీ స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇటీవల పొన్నూరు శాసనసభ్యులు నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో అన్ని శాఖల వారు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారని ముఖ్యంగా ప్రధాన ఘట్టమైన 15వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శనం అయ్యే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 3 గంటలకు నుంచే స్వామివారి సాధారణ దర్శనానికి భక్తులను అనుమతించడం జరుగుతుందని దేవాదాయ శాఖ ఆదేశాల ప్రకారం ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం జరుగుతుందని ప్రధాన ఆలయంలో కూడా స్వామివారికి భక్తులు అభిషేకాలు నిర్వహించడం కూడా ఉండదని అభిషేక మండపం వద్ద భక్తులు అభిషేకాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు భక్తులకు మంచినీరు తాగు పాలు చిన్న పిల్లలకు పాలు ఉచిత ప్రసాదము బిస్కెట్ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు భక్తుల సహకారంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మహాశివరాత్రి రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలలో పలు సాంస్కృతి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని స్వామివారి కల్యాణోత్సవం భక్తులందరికీ సౌలభ్యంగా ఉండటం కోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక స్టేజ్ ఏర్పాటుచేసి కళ్యాణం నిర్వహించటం జరుగుతుందని ఈ కళ్యాణ మహోత్సవాలలో మహాశివరాత్రి పర్వదినమున సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుంటారని భావిస్తున్నామని తెలిపారు.

## అక్షర ఆంధ్ర అభ్యాసకుల నమోదు
# వేగవంతం చేయాలి

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** అక్షర ఆంధ్ర అభ్యాసకులను, వాలంటీర్లు యాప్ లో అప్ డేట్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాప్ లో నమోదు రెండు రోజులలో పూర్తి కావాలని స్పష్టం చేశారు.



జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని బాగా అమలు చేసి ప్రతి ఒక్కరిలోనూ అక్షర జ్ఞానం నింపడమే కాకుండా వారికి నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్దేశిత లక్ష్యాలను అందుకొనుటకు అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉల్లాస్ అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. శిక్షణ కాలం ముగిసే నాటికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిరక్షరాస్యులందరూ ప్రాథమికంగా అక్షరాలు, అంకెలు, చదవటం, వ్రాయటం నేర్చుకోవడమే కాకుండా డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యతను తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రీ ఫైనల్ పరీక్షలు, మార్చి 29వ తేదీన ఫైనల్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఇచ్చిన వర్క్ షీట్ లు, వీడియోలు వారికి చూపించడం, అభ్యసన స్థాయిలను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి పాల్గొన్నారు.

## పారిశ్రామిక పార్కులకు
# స్థలాలను గుర్తించాలి

### గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ఉందని



అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతాల్లో స్థలాలు గుర్తించినట్లు నివేదికలు అందాయని, మిగిలిన నియోజక వర్గాలలో త్వరగా గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. మండలాల్లో ఉన్న గృహ లే అవుట్లు, అందులో ఉన్న మౌలిక వసతులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లే అవుట్ లో స్థలాలు, ఇల్లు లబ్ధిదారుల వివరాలు పొందుపరచాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వికాస భవనం ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో వికాస భవనంను బుధవారం పునఃప్రారంభం చేస్తున్నట్లు వికాస అధ్యక్ష్య, కార్యదర్శులు ఎన్.ప్రసాద్, కార్యదర్శి జె.శ్రీనివాసరావు లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు ఎంఎల్ఏ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హాజరుకానున్నారు. విశిష్ట అతిథిగా వీసి ఆచార్య కె.గంగాధరరావు, గౌరవ అతిథులుగా రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు హాజరౌతారని పేర్కొన్నారు.

# అమానవీయం

### -శవానికి దక్కని గౌరవం - బైకుపైనే 13కిలో మీటర్లు ప్రయాణం

**బాపట్ల/కర్లపాలెం,ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మనం ఏ కాలంలో ఉన్నాం? సాంకేతికతలో చంద్రమండలానికి నిచ్చెనలు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, కనీసం మనిషి చనిపోతే గౌరవంగా తరలించేందుకు ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేయలేకపోతున్నారా? బాపట్ల జిల్లా కర్లపాలెంలో మంగళవారం చోటుచేసుకున్న ఈ ఘటన సామాజిక స్పృహ ఉన్న ప్రతి ఒక్కరినీ కన్నీరు పెట్టించింది. పేదరికం ఒకవైపు, ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం మరోవైపు వెరసి.. ఒక మృతదేహం బైకుపై 13 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చింది.



**ఘటన వివరాల్లోకి వెళ్తే..**

కర్లపాలెం మండలం చింతాయపాలెం పంచాయతీ రాళ్లచెరువుకు చెందిన నక్కా నాగేశ్వరరావు అనే వ్యక్తికి గుండెనొప్పి రావడంతో, కుటుంబ సభ్యులు ఆయన్ని హుటాహుటిన ద్విచక్ర వాహనంపై బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. తీరా మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్దామంటే.. అక్కడ ఖిమహాప్రస్థానంఖి వాహనం అందుబాటులో లేదు. ప్రైవేట్ ఆటో డ్రైవర్లు అడిగిన రూ. 3,000 చెల్లించే స్తోమత ఆ పేద కుటుంబానికి లేకపోవడంతో, గత్యంతరం లేక విగతజీవిని బైకుపై ఇద్దరి మధ్య కూర్చోబెట్టుకుని 13 కిలోమీటర్ల దూరం స్వగ్రామానికి తరలించారు.

### స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశం

**ప్రభుత్వ ప్రకటనలకే పరిమితమా?**

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఏరియా ఆసుపత్రిలోనే ఈ పరిస్థితి ఉందంటే, మారుమూల గ్రామాల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకునే నాయకులు, సామాన్యుడి అంతిమ యాత్రకు కూడా దిక్కులేకుండా చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. మృతదేహాల తరలింపు కోసం ప్రభుత్వం కేటాయించాల్సిన నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.

**స్పందించిన కలెక్టర్.. విచారణకు ఆదేశం**

ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వెంటనే స్పందించారు.ఈ ఉదంతంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు.బాపట్ల ఏరియా ఆసుపత్రికి తక్షణమే ఖిమహాప్రస్థానంఖి వాహనం మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వాహనం వచ్చే వరకు, పేదల మృతదేహాలను తరలించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించి, ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకుంటుందని ప్రకటించారు. అవగాహన లోపం వల్లే కుటుంబ సభ్యులు బైకుపై తరలించారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రతి ప్రభుత్వ వైద్యశాల వద్ద మృతదేహాల తరలింపు వాహనాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాగేశ్వరరావు ఉదంతం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూనే, పేదవాడికి ప్రాణం ఉన్నప్పుడే కాదు.. పోయాక కూడా కష్టాలేనని నిరూపించింది.

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

### నగర కమిషనర్ కె మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** గుంటూరుని చెత్త రహిత, శుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రజారోగ్య విభాగం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నగర కమిషనర్ కే మయూర్ వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రజారోగ్య విభాగం అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి వాహనం ద్వారా నిర్దేశిత లక్ష్యం మోతాదు ప్రకారం చెత్తను తరలించేలా శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెహికల్ షెడ్డు లో



అశోక్ ఆదేశించారు. మంగళవారం కెవిపి కాలనీలో ఉన్న వెహికల్ షెడ్డులో తనిఖీలు చేసి అధికారులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. వెహికల్ షెడ్ లో ఎన్ని వాహనాలు ఉన్నాయి, వర్కింగ్, రిపేర్ లకు సంబంధించి ఆయా విభాగాల వారీగా సిబ్బంది హాజరు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనంతో జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గుంటూరు నగరంలో రోడ్లపై చెత్త కనిపించడానికి వీలు లేదని అందుకు తగిన విధంగా వాహనాలు, పుష్ కాట్స్, కార్మిక ప్రజారోగ్య విభాగం అధికారులు సమన్వయంతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వెహికల్ షెడ్ నుంచి వచ్చే వాహనాలను చెత్త సేకరణకు మరమత్తుల కోసం వాహనాలు ఎక్కువకాలం ఉండటానికి వీల్లేదని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఇన్సూరెన్స్ చేపించాలని ఎస్ ఈ, ఈ ఈ లకు సూచించారు. ఈ ఆటోలు అన్నిటిని వర్కింగ్ లోకి తీసుకొని రావాలని, ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడి ఆటోలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. షెడ్డులో ఉన్న పాత వస్తువులను నిరుపయోగంగా ఉన్న వాటిని గుర్తించి ఆక్షన్ వేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఎస్ ఈ వెంకటేశ్వరరావు, సీఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ,ఈ ఈ లు విష్ణు, వేణుగోపాల్, ఎంహెచ్ఓ లక్ష్మీనారాయణ, ఆయా విభాగాల అధికారులు, సచివాలయాల శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



## నరసరావుపేట అభివృద్ధికి రూ.23.60 కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ క్రమంలో రూ.23.60 కోట్ల భారీ నిధులతో పలు కీలక పనులు చేపడుతున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూ.23.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ సందర్భంగా పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చేయడం ప్రధాన లక్ష్యంగా ఆధునిక



సదుపాయాలతో 2 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక రావిపాడురోడ్డులోని కాసు బ్రహ్మానంద రెడ్డి పార్కు ప్రాంగణంలో రూ.10 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థం గల నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పట్టణ నూతన బైపాస్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో 8 లక్షల లీటర్ల సామర్థం గల మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నకరికల్లు చెరువు నుండి శాంతినగర్ ఫిల్టర్ హౌస్ వరకు 11 కిలోమీటర్లు 600 డయామీటర్లు వెడల్పు గల నూతన పైప్ లైన్ ఏర్పాటు, పట్టణంలో తాగునీటి సరఫరాకు నూతన పైప్ లైన్ ఏర్పాటు, పాత పైప్ లైన్ల మరమ్మత్తులు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.పట్టణ శివారు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు గతంలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే ఆ శివారు కాలనీ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రెడ్డినగర్, పోస్టల్ కాలనీ, బైపాస్ రోడ్ పరిసరాలు, వల్లపు చెరువు, సాయినగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల ప్రజలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి మౌలిక సదుపాయాలను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి కేవలం రోడ్లు, భవనాలకే పరిమితం కాకుండా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాగునీరు ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా శాశ్వత ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ బీ. శ్రీనివాసరావు వారి సిబ్బంది, పురపాలక సంఘ కమిషనర్ రవికుమార్, డీఈ సయ్యద్. రఫీక్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలను ఉపేక్షించేది లేదు: చీఫ్‌విప్ జీ.వీ



వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గ పరిధిలో ఇసుక,మట్టి అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడారు. అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకృతి వనరులు కాపాడటంతోపాటు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మైనింగ్,రెవిన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. అక్రమ ఇసుక,మట్టి తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,అక్రమ రవాణాకు పాల్పడేవారు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బ్రహ్మనాయుడు తన దుష్ప్రచారాన్ని మానుకోవాలి: డీసీసీబీ 'మక్కెన'

వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయటం మానుకోవాలని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో





ఆయన మాట్లాడారు. రాజకీయ స్వార్థం కోసం బొల్లా అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీలు అమలు చేసి ప్రజలకు మంచి పాలన అందిస్తుందటే బొల్లాకు కనపడకపోవటం శోచనీయమన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు చొరవతో దశాబ్దాల నుండి పరిష్కారం కాని ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు నిజాలు తెలుసుకోవాలని సూచించారు. జగన్ కాలనీలో ట్రాన్స్ ఫార్మర్లు తెచ్చి వినుకొండలో ఏర్పాటు చేయటం అన్నది పచ్చి అబద్ధమని,నాలుగు ట్రాన్స్ ఫార్మర్లలో మూడు గుంటూరు నుండి తీసుకురాగా,మరొకటి షిఫ్టింగ్ చేశామన్నారు. వేల్పూరులో కోల్డు స్టోరేజ్‌కి గత ఏడాది నుండి 24గంటలు కరెంటు ఇస్తుంటే కరెంటు లేదని ప్రచారం చేయటం ఏమిటని మక్కెన నిలదీశారు. పింఛన్ల పెంపు,ఉచితబస్సు,తల్లికి వందనం వంటి పథకాలతోపాటు పోలవరం,అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుపెడుతుందన్నారు. తిరుమల లడ్డు ప్రసాదం కల్తీకి పాల్పడిన వైసీపీకి వేంకటేశ్వరస్వామి ఘోరమైన శిక్ష విధించినా వైసీపీ నాయకులకు మాత్రం సిగ్గు,బుద్ధి రాలేదని ధ్వజమెత్తారు. హింధువుల మనోభావాలు కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తిరుమల లడ్డు కల్తీని నిగ్గుతేల్చి తిరుమల ప్రక్షాళన చేసి స్వామివారి ఔన్నత్యాన్ని కాపాడతామన్నారు. సిబిఐ,సిట్ రిపోర్టు ప్రకారం నెయ్యిలో కల్తీ జరగలేదని వైసీపీ నిరూపించగలదా అని ప్రశ్నించారు. అపనిందలు వేయాల్సిన అవసరం కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఘర్షణలు,గొడవలు సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలుగజేసైనా రాజకీయ ఉనికి కాపాడుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. తొందరపాటు,పొరపాటు అని ముఖ్యమంత్రిని ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. సమావేశంలో నాయకులు దాసయ్య,పత్తి పూర్ణ,రోశయ్య,అంజిరెడ్డి, విశ్వనాథం,తిరుమలశెట్టి బాలయ్య,పెసలు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి: డీసీసీబీ చైర్మన్ 'మక్కెన'

వినుకొండ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వినుకొండశాఖ నందు జిల్లా బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో సహకార సంఘాల చైర్‌పర్సన్స్,సీఈఓలు బ్రాంచ్‌నోడల్ అధికారి సుబ్బారావు బ్రాంచ్



మేనేజర్ ఎస్.సుబ్బారావు, సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వినుకొండ బ్రాంచ్ పరిధిలో సహకార సంఘాలు,బ్యాంకుల ద్వారా నేరుగా ఇచ్చిన రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం వారి నుండి వచ్చే రాయితీలు పొందాలని రైతులను కోరారు. అలాగే బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు అవగాహన కల్పించి సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. సొసైటీ చైర్పర్సన్లు గడిపూడి విశ్వనాథం,విడపాలపాటి హనుమయ్య,బచ్చు ఆంజనేయరెడ్డి,పెసల వెంకటనారాయణ,తిరుమలశెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలచెరువులో జిల్లా వ్యవసాయాధికారి పర్యటన

నూజెండ్ల,ఫిబ్రవరి10,ప్రభాతవార్త: మండలంలో చింతలచెరువు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు మంగళవారం పర్యటించారు. ఏపీఎఫ్ఆర్ రైతు నమోదు, ఏపీఏఎంఎస్ ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్,రబీ ఈ పంట నమోదు ప్రక్రియ తదితర వ్యవసాయ సంక్షేమ పథకాలు, అనుబంధరంగాల అంశాలపై వ్యవసాయాధికారులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నేరుగా రైతులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను సవివరంగా వివరించారు. అనంతరం గ్రామ పరిధిలోని మిరప పొలాలను సందర్శించి తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు తెలియజేశారు.



## ఉద్యోగాలు సాధించిన 'తిరుమల' విద్యార్థులు

రొంపిచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కోడెతంత్ర కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 13 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి. నారాయణ తెలిపారు. ఈ



ప్రాంగణ ఎంపికలలో వివిధ బ్రాంచీల నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో 77మంది టెక్నికల్ ఇంటర్వ్యూకి ఎంపికవ్వగా హెచ్ఆర్స్ ఇంటర్వ్యూ లో 13 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరికి వార్షిక వేతనం కింద నాలుగు లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపిక కావటం గర్వంగా ఉందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మెన్ బొల్లా బ్రహ్మనాయుడు, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం సాంబశివరావు, అధ్యాపకులు అభినందించారు.

## త్రికోటేశ్వర దర్శనానికి ఆన్‌లైన్ తొలి టికెట్‌ను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయ అభివృద్దే ధ్యేయంగా తాను నిరంతరం పనిచేస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం తెలిపారు.



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న తిరుణాళ్ల మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వీఐపీ, వివిఐపి పాసులను రద్దు చేసింది. ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి, ఎమ్మెల్యే అరవిందబాబు దంపతులు, కుటుంబ సభ్యులు ఆన్లైన్ ద్వారా ఒక్కొక్కరు రూ. 300 చెల్లించి దర్శన టికెట్లు కొనుగోలు చేశారు.మొత్తం 30 మంది కుటుంబ సభ్యులు సాధారణ భక్తుల మాదిరిగానే టికెట్లు తీసుకోవడం ద్వారా సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దర్శన ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు.భక్తులు ముందుగానే ఆన్లైన్‌లో దర్శన టికెట్లు నమోదు చేసుకుని ఆలయానికి రావాలని ఎమ్మెల్యే అరవిందబాబు సూచించారు. దీంతో రద్దీ తగ్గి, స్వామివారి దర్శనం సులభంగా, సౌకర్యవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ ఉదయం నుండి 15వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా త్రికోటేశ్వర స్వామి వారి దర్శన టికెట్లు కొనుగోలు చేసేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆన్లైన్లో అవకాశం కల్పించిందని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు పట్టణంలోని కోటప్పకొండ రహదారిలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మెగా శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఏ సందర్భంగా స్థానిక చిత్రాలయ థియేటర్ నుండి యలమంద బైపాస్ రోడ్డు వరకు శుభ్రం చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి వార్షిక తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొని చీపుర్లు పట్టుకుని రోడ్లను శుభ్రం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పలువులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం: నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ కృష్ణారావు

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు పరచాలని ఎస్.పి బి. కృష్ణారావు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పోలీసుకార్యాలయంలో మంగళవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపి, దర్యాప్తు, నేర నియంత్రణ చర్యలపై సిబ్బందికి ఎస్.పి పలు సూచనలు చేశారు.మాదక ద్రవ్య నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో



ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు.తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోగా విచారణ పూర్తి చేసి, ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని మోసం, అధికార దుర్వినియోగ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై పిట్ ఎన్.డిపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని నిందితులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. పల్నాడు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. కోర్టులలో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత పోలీస్ అధికారులు పర్యవేక్షించుకోవాలని సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యంచెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు.జిల్లాలో నేర నియంత్రణకు అప్రమత్తంగా ఉంటూ పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. అదనపు ఎస్.పి లు జెవి సంతోష్,వి.సత్తి రాజు, డి.ఎస్.పి లు, సిఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మునిసిపల్ పాఠశాల విద్యార్థికి కలెక్టర్ అభినందన

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :: నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి షేక్ జమీర్ బాషా జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి జిల్లాకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన "పరీక్షలపై చర్చ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో విద్యార్థిని మాత్రమే ఎంపిక చేయగా,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మున్సిపల్ బాయ్స్ హై స్కూల్‌కు చెందిన షేక్ జమీర్ బాషా ఎన్నిక కావడం విశేషం. ప్రధానమంత్రితో నేరుగా ఇంట్రాక్షన్ జరిపి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ అరుదైన అవకాశం దక్కడం విద్యార్థి కృషికి నిదర్శనంగా నిలిచింది. కమిషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ విజయరామరాజు , పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, షేక్ జమీర్ బాషాను ప్రత్యేకంగా పిలిపించి అభినందనలు తెలియజేశారు. అలాగే పల్నాడు జిల్లా డీఈవో రామారావు, నరసరావుపేట మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. రవికాంత్ , ఉపాధ్యాయ బృందం మొత్తం విద్యార్థిని శుభాకాంక్షలతో అభినందించారు.ఈ విజయంలో తనను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సహకారమే ప్రధాన కారణమని షేక్ జమీర్ బాషా వినయంగా తెలిపారు.

## 12న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : : స్థానిక వినుకొండ రోడ్డులో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 28 వ వార్షికోత్సవాన్ని ఈనెల 12న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పడుచూరి ఉదయ్ కిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత స్నపన, సహస్ర తమలార్చన వంటి పూజలు జరుగుతాయని తెలిపారు. అనంతరం శ్రీనివాసకాలనీలో స్వామివారి నగరోత్సవం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి ఆలయ ఆవరణలో కోలాటం, భజనలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## ఏ.ఎం.రెడ్డి కళాశాలలో పీసీఓడీపై అవగాహన సదస్సు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏ.ఎం.రెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ప్రాంగణంలో మంగళవారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో పిసిఒడి (పాలిసిస్టిక్ ఓవరియన్ డిసీజ్) అంశంపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ ప్రసూతి మరియు స్త్రీరోగ నిపుణులు డాక్టర్ వసంత దాసరి హాజరై మాట్లాడుతూ, సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, ఒత్తిడిని తగ్గించుకోవడం మరియు వైద్యుల సూచనల ప్రకారం చికిత్స తీసుకోవడం ద్వారా పీసీఓడిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,కళాశాల యాజమాన్యం, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రతినిధులకు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణరావు, డాక్టర్ మల్లికార్జున్, కళాశాలల అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ. పావని, అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీ ... మ్మ సురేఖ, దీప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరునాళ్లలో ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష సమావేశం

### 15న ఉదయం 11 గంటలకు ప్రభలు కొండకు చేరుకోవాలి: కలెక్టర్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::మహా శివరాత్రి కోటప్పకొండ తిరుణాళ్ల సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము న 1.00 గంటల నుంచే దైవ దర్శనం సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు.లక్షలాదిగా భక్తులు హాజరుకాను న్న నేపథ్యంలో ప్రభలు ఉదయం 11గం.ల లోపే ప్రభల ప్రాంగణానికి చేరుకునేలా చూడాలని పోలీసులకు సూచించారు.కొండపైకి 120 బస్సులు నడపాలని, షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించాలని నరసరావుపేట, చిలకలూరిపేట వైపు నుంచి వచ్చే బస్సులకు ఆయా దారుల్లోనే వేర్వేరు బస్టాండ్ ల ఏర్పాటు చేయాలన్నారు.డ్రోన్లు,





సీసీటీవీలతో కొండ ప్రాంగణం నిత్య పర్యవేక్షణ ఉండాలని కొండపై నిర్మించిన మొబైల్ టవర్ ట్రయల్ రన్ చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎస్.పి బి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలింపుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలని, విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాన్నారు. పారిశుధ్య నిర్వహణ మంచినీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. తిరునాళ్ల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్... మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండలో జరుగుతున్న ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ప్రభలు తరలింపుకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లను తీర్చిదిద్దాలని, విద్యుత్ వైర్లు తగలకుండా చర్యలు తీసుకోవాన్నారు. పారిశుధ్య నిర్వహణ మంచినీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లో భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు అందజేయాలని కోరారు. కొండ క్రింద నుండి కొండపై వరకు భక్తుల తరలింపుకు ఘాట్ రోడ్డుకు అనువైన అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.

## హోంగార్డు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం : జిల్లా అదనపు ఎస్పీ జెవి.సంతోష్

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కు చెంది.ఖాసీం అలీ అను హోంగార్డు డిప్యుటేషన్ మీద ఇంటెలిజెన్స్,నరసరావు పేట నందు విధులు నిర్వహిస్తూ ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జె. వి.సంతోష్ చేతుల మీదుగా గ్రూప్ పర్సనల్ ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద 10,35,000/ రూపాయల చెక్కును ఖాసిం అలీ భార్య షర్మిల కి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు సెక్షన్ సూపరింటెండెంట్ .ఎండీ. షఫీ ఉల్లా పాల్గొన్నారు.





## 'ఈశ్వర్' లో సుభాస్ చంద్రబోస్ పోరాటగాథపై ఉపన్యాసం

రొంపిచర్ల,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: రోటరీ క్లబ్ నరసరావుపేట,ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు సుభాస్ చంద్రబోస్ గారి పోరాట గాథ గురించి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ శ్రీ షేక్. కరీం మోహిద్దీన్ తెలియచేశారు. ముఖ్య ఉపన్యాసకులుగా మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు టి. వ్వేకట రమణ హాజరై నేతాజీ సుభాస్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి, తెగువ ప్రతి ఒక్క విద్యార్థికి అనుసరయమని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ శ్రీ షేక్. కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాస్ చంద్రబోస్ గారి చాతుర్యం మరియు బ్రిటీషు పాలకులతో యుద్ధ సమయంలో ఆయన చూపిన ధైర్యం అసమానమని కొనియాడారు."మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే నినాదంతో ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ సమరంలో యువతను మేల్కొలిపిన మహనీయుడు అని చిలకలూరిపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ ఉప్పులూరి ప్రసాద్, జి.సాంబశివరావు గారు తెలియజేసారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, మేనేజింగ్ డైరెక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా , బి. మునీంధర్ రెడ్డి సెక్రటరీ రోటరీ క్లబ్ నరసరావుపేట, రోటేరియన్ ప్రభాకర రావు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధరరావు, డిప్లొమా చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల జోలికి రావద్దు: తహసీల్దార్ వేణుగోపాలరావు



నరసరావుపేట , ఫిబ్రవరి10 ప్రభాతవార్త : మండలంలోని ప్రభుత్వ భూముల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదని తాసిల్దార్ వేణుగోపాలరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉప్ప లపాడు గ్రామ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను విక్రయించేందుకు యత్నిస్తున్నారని, ఇందుకు సంబంధించి పలు ఫిర్యాదులు తమకు వస్తున్నాయన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వేణుగోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి క్రయ, విక్రయాలపై కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరిం చారు. ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు 21/ఎ ఎ 1డి 1బి 5.2, 33,502, 266/1222, 2.17.09 2, 266/1281, 64, 54, 266/125 2, 28.74 2. 268/1892 1 212.57 2, 268/1835 3, 5.20 20 288/152, 215.48, 268/155, 16 1, 42.74 2 (2.219.95) 5 3 219.95 సెంట్లు సర్కారు పోరంబోకు, వాగు పోరంబోకుగా ఉన్నట్లు వెల్లడించారు. ఆ భూములకు సంబంధించి లావాదేవీలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాహసిల్దార్ వేణుగోపాలరావు స్పష్టం చేశారు

## బాధ్యతాయుత జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలం: కలెక్టర్

నరసరావుపేట,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం, ప్రభుత్వం, ప్రజలకు మధ్య అనుసంధానంగా మీడియా కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందడంతోపాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు వేగంగా చేరుతున్నాయని తెలిపారు. జర్నలిస్టుల



సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో కమిటీ అజెండా అంశాలు, మీడియా అక్రిడేషన్ రూల్స్-2025కు సంబంధించిన ముఖ్యాంశాలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి దీప్తి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తిగా పనిచేస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెంచడంలో మీడియా పాత్ర అమూల్యమని అన్నారు. తప్పుడు సమాచారానికి తావు లేకుండా వాస్తవాధారిత వార్తలతో సమాజానికి దోహదపడాలని జర్నలిస్టులకు సూచించారు. అక్రిడేషన్ ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం, పారదర్శకంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి, సహాయ కమిషనర్,డీపీఆర్వో ఓం ప్రకాష్ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారులు, జిల్లా మీడియా ఎక్రిడేషన్ కమిటీ సభ్యులు నంద్యాల జగన్ మోహన్ రెడ్డి ( వార్త), ఐ న్యూస్ నాగరాజు, దండ గోపి, లక్ష్మయ్య, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్న జనసేన నాయకులు

నరసరావుపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ::నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో కోటప్పకొండలోని వినాయకుని గుడి పక్కన ఉన్న చెరువు కట్ట దగ్గర మంగళవారం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆ ప్రాంతంలోని రోడ్లను ఊడ్చి, చెత్త, గడ్డిని తీసివేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబుతో పాటు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనందబాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బెల్లంకొండ అనిల్, నరసరావుపేట మండల అధ్యక్షులు. కిష్టంశెట్టి గోవిందరావు, పల్నాడు జిల్లా హాస్పిటల్ అభివృద్ధి సభ్యులు మిరియాల వెంకటసుబ్బమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, జనసేన యూత్ ఉల్లి చంటి, బీమా సాంబయ్య, నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పదవీ గండమే 'టీమ్ 11' ను అసెంబ్లీ గడప తొక్కిస్తోంది : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: పదవీ గండమే టీమ్ 11ను అసెంబ్లీ గడప తొక్కేలా చేస్తోంది. తమను గెలిపించిన ప్రజల్ని పట్టించుకోని ప్రజాప్రతినిధుల్ని ఉపేక్షించకూడదన్న స్పీకర్ నిర్ణయమే.. జగన్ టీమ్ ను ఒక్కరోజు అసెంబ్లీకి వచ్చేలా చేసిందనే చెప్పాలి. ఉన్న ఎమ్మెల్యే పోస్టు కూడా ఊడితే.. ప్రజల్లో మరీ చులకన అవుతామన్న భయంకూడా మరో కారణం. ప్యాలెస్ లు, విలాసాలపై ఉన్న మోజులో పదోవంతు కూడా జగన్ కు ప్రజాసమస్యలపై లేకపోవడం విచారకరం. ఎన్నికలప్పుడు తప్ప మరెప్పుడూ తనకు ప్రజలతో పనిలేదని తన చర్యలతో జగన్ పదేపదే నిరూపిస్తున్నాడు. గతంలో తమకు జీతాలతో పనిలేదు...స్పీకర్ ఏ నిర్ణయం తీసుకున్నా వుయ్ డోంట్ కేర్ జగన్.. ఇప్పుడు ఏ ఉద్దేశంతో, ఎవరిని ఉద్ధరించడానికి అసెంబ్లీకి వస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలి.వైసీపీ నేతలు ఆందోళన చెందాల్సింది జగన్ భద్రతపైకాదు..ప్రజల భద్రతపై తనను దారుణంగా ఓడించారన్న విద్వేషంతోనే, జగన్ పరామర్శల పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. జగన్ వైఖరిపై సొంత పార్టీనేతలే పెదవి విరుస్తున్నారు. ఒక్కరిని పరామర్శించడానికి గంటల తరబడి ప్రయాణం.. కావాలనే రోడ్లపై విన్యాసాలు చేయడం.. బతిమాలి.. ప్రలోభపెట్టి తీసుకొచ్చిన కార్యకర్తల ప్రాణాల మీదకు తీసుకురావడం వంటి చర్యలతో ఏం చేయాలో పాలుపోక వైసీపీనేతలు తలలు పట్టుకుంటున్నారు. కల్తీనెయ్యి పాపంలో తన ప్రమేయం లేదని తనకేం తెలియదని బయట బుకాయిస్తున్న జగన్..సభలో ఆ అంశంపై మాట్లాడాలని రాష్ట్ర ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కల్తీనెయ్యి, పరకామణి చోరీ సహా తిరుమల కేంద్రంగా తన హయాంలో జరిగిన మహా పాపాలపై చట్టసభలో జగన్ నోరు విప్పాలి. అని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

## రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: 2014.19లో పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్డు అనేది లేకుండా సీసీ రోడ్లు నిర్మించామని, భవిష్యత్ లో నివాసాలు విస్తరించే మారుమూల ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్లు వేయించామని, నాడు పట్టణ ప్రజలు కోరిన విధంగా అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. పట్టణంలోని 12, 17 వార్డుల్లో రూ.32 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు, 14వ వార్డుల్లో రూ.20 లక్షలతో నిర్మించనున్న డ్రైన్ల పనులకు మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లలాడారు. 12 వార్డులో 43 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు పూర్తిగా కుంగిపోవడంతో కొత్తగా సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైన్లు, తాగునీటి వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. . మొత్తం రూ.52 లక్షలతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల ఛిరకాలకోరిక నెరవేర్చామని నెలరోజుల్లో మొత్తం పనులు పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు. రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు పట్టణంలో అభివృద్ధి పనులకు గాను పురపాలక శాఖ మంత్రి నారాయణ రూ.5 కోట్ల ప్రత్యేక జనరల్ ఫండ్ కేటాయించారని, ఆ నిధులతో రోడ్లు..డ్రైన్ల నిర్మాణం, తాగునీటి సరఫరా ఇతర మౌలిక వసతుల కల్పన పనులు పూర్తిచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, జారినా సుల్తానా, టీడీపీ నాయకులు బేరింగ్ మౌలాలి, మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, సయ్యద్ వహాబ్, మురకొండ మల్లిబాబు, గట్టినేని విజయ్ సాయి, షేక్ బాజీ, పిల్లి లెనిన్, గెరా రాము, గట్టుపల్లి మాణిక్యారావు, పిల్లి ధనలక్ష్మి, షేక్ బారి, షేక్ బాజీ, బీడింగ్ కరీముల్లా, పుల్లగూర భరత్, చింతకాయల కోటి, వార్డు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమితులైన అడితి నాగూర్ ను అభినందించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా యువ నాయకులు అడితి నాగూర్ ను నియమించడం జరిగింది. గతంలో పట్టణ ప్రచార కార్యదర్శి గా పని చేసిన అనుభవం ఉన్న నాగూర్ ను కార్యదర్శిగా నియమించిన ప్రత్తిపాటి పుల్లారావు కి ఈ సందర్భంగా నాగూర్ తన ధన్యవాదాలు తెలియజేశారు. నెల్లూరి సదాశివ రావు, షేక్ కరీముల్లా, షేక్ రఫానీ, పఠాన్ సమద్ ఖాన్, మద్దూమల రవి,మద్దిబోయిన శివ,బేరింగ్ మౌలాలి, వహాబ్,బ్యాటరీ జిలాని, మురకొండ మల్లి బాబు,పిల్లి కోటి, మజాహర్,బ్యాంకు బాజీ, రియాజ్, కరీం, చోటు, కరీముల్లా, ఖాజా, కొండా వీరయ్య, గొట్టిపాటి బాబు, బాజీ,కనమర్లపూడి రమేష్,గట్టుపల్లి మాణిక్యారావు,హనుమాన్ సింగ్, అబ్దుల్లా తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండల గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలంలోని గోవిందాపురం మరియు కోమటి నేని వారి పాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని సిహెచ్ సరిత గారు మాట్లాడుతూ రబి సీజన్లో పంట వేసిన ప్రతి ఒక్క రైతు కూడా రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా ఈ పంట తప్పకుండా చేయించుకోవాలని అలా చేసుకున్న రైతులకే ప్రభుత్వం అందించే మద్దతు ధరలు మరియు ఇతర ప్రయోజనాలు అందుతాయని, అలాగే ఈ పంట కార్యక్రమం ఫిబ్రవరి 20వ తారీకు తో ముగుస్తుందని కావున పంట వేసిన ప్రతి ఒక్క రైతు మరియు కౌలు రైతులకు కూడా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్ గ్రామ ఉద్యాన సహాయకురాలు షేక్ ఆయేషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## అంతిమ ఘట్టం.. అమోఘమైన ఉత్సాహం



చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: గుంటూరు నగరం గత ఐదు రోజులుగా వెల్లివిరిసిన అంతర్జాతీయ నాటక కళా సౌరభం మంగళ వారం నాటి ముగింపు వేడుకలతో పతాక స్థాయికి చేరింది. ఢిల్లీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, యడ్లపాడు ే వేదిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 25వ భారత రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవాలు ఆఖరి రోజున అద్భుత ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచాయి. వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు సారథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించిన భారీ కళా ప్రదర్శన ర్యాలీ కళాత్మక వాతావరణం నింపింది. వందలాది మంది కళాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ ప్రదర్శన గుంటూరు వీధుల్లో సాగి, బళ్లారి రాఘవయ్య ఓపెన్ ఎయిర్ థియేటర్ వద్దకు చేరుకుంది. కళాజాతర..కన్నుల పండుముగింపు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్క ృతిక పోటీలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. వివిధ పాఠశాలలు, డాన్స్ అకాడమీలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు భారతీయ సంస్క ృతికి అద్దం పట్టాయి. ముఖ్యంగా నరసరావుపేట వీఐటీ స్కూల్ విద్యార్థినులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు సభికులను అబ్బురపరిచాయి. అలాగే రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినులు తమ జానపద నృత్యాలతో పల్లెటూరి పసందైన వాతావరణాన్ని వేదికపై సాక్షాత్కరింపజేశారు. గుంటూరుకు చెందిన అను డాన్స్ అకాడమీ వారు ప్రదర్శించిన డాన్స్ కేవ్వకేక అనిపించాయి. ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన ఈ ప్రదర్శనలకు కళాభిమానులు నీరాజనాలు పట్టారు. దేశ భద్రత కోసం సాగిన ఓ చారిత్రక తిరుగుబాటే - ే ఒన్స్ ఇన్ ఇండియ్హా ఆంగ్ల నాటకందయా ప్రకాష్ సిన్హా రచనలో, ఆయుషి త్రిపాఠి దర్శకత్వంలో, అప్‌స్టేజ్ ఆర్ట్ గ్రూప్థ్ ప్రదర్శించిన, ఒన్స్ ఇన్ ఇండియా నాటకం 22 శతాబ్దాల నాటి మౌర్య సామ్రాజ్య పతనాన్ని కళ్లకు కట్టింది. విదేశీ దండయాత్రల నుండి దేశాన్ని కాపాడలేక, కేవలం అహింస పేరుతో మౌనంగా ఉన్న చివరి మౌర్య రాజు బృహద్రథుడిని సైనిక తిరుగుబాటు ద్వారా పడగొట్టిన చారిత్రక సంఘటనను ఈ నాటకం అద్భుతంగా ఆవిష్కరించింది. గ్రీకు సంస్కతి, మౌర్య వైభవాల కలయికగా సాగే ఈ కథ, జాతీయ భద్రత విషయంలో హింస-అహింసల మధ్య ఉండే నైతిక సంఘర్షణను చర్చిస్తుంది. చరిత్రను కేవలం కథనంలా కాకుండా, దేశ రక్షణ పట్ల ఒక బాధ్యతాయుతమైన సందేశాన్ని ఇచ్చేలా ఈ ప్రదర్శన ఆకట్టుకుంది.

## ప్రజా సంక్షేమమే 'కూటమి' ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అచ్చంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ే ప్రజల వద్దకు ప్రవీణ్ - 100 రోజులు, 100 గ్రామాలు" కార్యక్రమంలో భాగంగా 40వ రోజున అచ్చంపేట మండలం మిట్టపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మండలంలోని పేదలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పంపిణీ చేశారు. మండలానికి చెందిన 7 మందికి మంజూరైన రూ.6,20,691 విలువైన చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని ఆయన తెలిపారు.



# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా ముగిసిన భారత్ మహోత్సవం

చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో ఐదు రోజుల పాటు జరిగిన భారత్ మహోత్సవం లో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, ఢిల్లీ నాటక పరిషత్ ల సమ్మేళనం "వేదిక" ఆధ్వర్యంలో వేదిక అధ్యక్షుడు డాక్టర్ సురేష్ బాబు ప్రధాన భూమిక గా నిలిచి డాక్టర్ సురేష్ బాబు నేతృత్వంలో నిర్వహించిన అంతర్జాతీయ నాటక ఉత్సవం మంగళవారం ముగిసింది.. ఐదు రోజుల శ్వా సఒక నిశ్శబ్దంలో కలిసింది, చప్పట్ల మ ధ్యకళ్ళు తడిచాయి. భాషలు





అలసిపోయాయి, భావాలు మాత్రం ఇంకా మాట్లాడుతూనే ఉన్నాయి. రష్యా, పోలాండ్, మన దేశం.. ఈ వేదికపై మనుషులయ్యాయి. నాటకం ముగిసింది,కానీ మనసుల్లో ప్రశ్నలు ఇంకా నడుస్తూనే ఉన్నాయి. భారత్ రంగ్ మహోత్సవం ఒక కార్యక్రమం కాదు,ఒక అనుభవం. కళ మాత్రంహృదయాల్లోకిఎక్కింది. నాటకంతో ప్రపంచాన్ని కలిపిన వేదికభారత్ రంగ్ మహోత్సవం... ఈ ఉత్సవం ప్రేక్షకుల మనసుల్లో వెలిగించిన ఆలోచనల దీపం మాత్రం ఇంకా ప్రకాశిస్తూనే ఉంది. దేశ విదేశాల నుంచి వచ్చిన నాటక బృందాలు, భాషా భేదాలను చెరిపివేసి భావాల ద్వారా సంభాషించిన తీరు ఈ ఉత్సవానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. సంభాషణలకన్నా భావ వ్యక్తీకరణకు, హంగులకన్నా అంతర్లీన సారానికి ప్రాధాన్యం ఇచ్చిన నాటకాలు ప్రేక్షకులను నిశ్శబ్దంగా ఆలోచనలో ముంచేశాయి. మనిషి, సమాజం, జీవితం పట్ల ప్రశ్నలు వేసిన ఈ ప్రదర్శనలు, నాటకం కేవలం వినోదం మాత్రమే కాదని, అది ఒక సజీవమైన సంభాషణ అని మరోసారి నిరూపించాయి.వేదిక రూపకల్పన, లైటింగ్, సంగీతం అన్నీ నాటక భావానికి అనుగుణంగా నడిచాయి. అతి సాంకేతిక హంగులు లేకుండా, నటుల అభినయం, శరీర భాషే ప్రధాన ఆయుధంగా నిలిచింది. ఇది అంతర్జాతీయ నాటక శైలిని దగ్గరగా పరిచయం చేసింది. ఈ అంతర్జాతీయ నాటక ఉత్సవం కళకు సరిహద్దులు లేవని, నాటకం ఇప్పటికీ మనిషిని ఆలోచింపజేసే శక్తి కలిగి ఉందని చెప్పిన ఒక గాఢమైన అనుభవంగా నిలిచింది. భారత్ రంగ్ మహోత్సవం, నాటక ప్రేమికులకు మరపురాని జ్ఞాపకంగా మిగిలింది. మంగళవారం సాంస్క ృతిక కార్యక్రమాల లో జుగి స్కూల్, నరసరావుపేట, ఇంటర్నేషనల్ స్కూల్, నరసరావుపేట టఅనూ డ్యాన్స్ అకాడమీ, గుంటూరు శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రేక్షకుల ను అలరించాయి.. మంగళ గిరి నుంచి వచ్చిన దప్పు కళాకారుల విన్యాసాలు, సూర్యాపేట నుంచి వచ్చిన మహిళా దప్పు కళాకారుల విన్యాసాలు ప్రేక్షకుల ను అలరించాయి.. ఐదు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల్లో నిర్వహిస్తూ ఉన్న నాటక పరిషత్ నిర్వాహకుల ను గౌరవం గా సత్కరించారు..

## కళాకారులకు అండగా ప్రభుత్వం. ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: నాటక కళాకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సంఘం వేదిక చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ వేదిక (ఎన్ఎస్ఈ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక



మహోత్సవాలు 4వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం నాటక ప్రదర్శనలను, సభలను నాటక వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు ప్రారంభించారు. ముఖ్య అతిథి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని మాట్లాడుతూ గతంలో సినిమా, టీవీలకే పరిమితమైన నంది అవార్డులను నాటక రంగానికి విస్తరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుర్తు చేశారు. అనంతరం సుదీర్ఘకాలంగా నాటక రంగానికి సేవలం దిస్తున్న సుబ్బరాయశర్మ, బుద్దాల వెంకట్రావు, వి. పురుషోత్తమం, దేవేంద్రలను ఎమ్మెల్యే చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. ప్రొఫెసర్ అలెక్సి బ్లాకిన్ రచించిన ఎ వెరీ సింపుల్ స్టోరీ (రష్యన్) నాటకం మంత్ర ముగ్ధులను చేసిందని ప్రత్తిపాటి తెలిపారు. గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, కందిమల్ల సాంబశివరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పాండురంగారావు, దండా గోపి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అందజేశారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని కన్నా పేర్కొన్నారు.

## లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయండి: మంత్రి లోకేష్‌కు యార్డు చైర్మన్ శోభారాణి వినతి



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు, యమ్.ఆర్.జి.యన్ నిధులు తో కలిపి మార్కెట్ కమిటీ పరిధిలోని 40 గ్రామములను లింక్ రోడ్ల నిర్మాణం అనుమతి మంజూరు చేయాలని సంబంధిత మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు యార్డ్ చైర్మన్ కోమటినేని శోభారాణి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటి సత్తెనపల్లి పరిధిలోని 40 గ్రామముల నందు రైతుల సౌకర్యార్ధం లింక్ రోడ్ల ఏర్పాటు చేయుటకు గాను మార్కెట్ కమిటీ విధుల నుండి రెండు కోట్లు రూపాయలు, వాటితోపాటు యన్.ఆర్.జి.యస్ నుండి కూడ తగినన్ని నిధులు మంజూరు చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమరావతి వారిని వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు గుంటూరి వారి ద్వారా కోరుటకు చెప్పించి తీర్మానించినట్లు పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన పెదకరిముల్లా



సత్తెనపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: బుధవారం రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పల్నాడు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు సయ్యద్ పెద కరిముల్లా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న 'కూటమి' ప్రభుత్వం : వైకాపా నేత డాక్టర్ 'గజ్జల'




సత్తెనపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సత్తెనపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని పదేపదే కూటమి ప్రభుత్వం చేసిన ప్రచారంలో వాస్తవం లేదని ఎన్ డి డి బి ఎన్ డి డి బి ఆర్ ఐ ల రిపోర్టుల ఆధారంగా స్పష్టంగా ప్రజలకు అర్థమైందని గత టిడిపి ప్రభుత్వంలో 276 నుంచి 300 రూపాయల లోపే దశలవారీగా నెయ్యి కొనుగోలు చేశారని వైసిపి హయాంలో 326 రూపాయలకి నెయ్యి కొనుగోలు చేశామని వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రతి నియోజకవర్గంలో తప్పుడు బ్యానర్లు వేస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారనిఅన్నారు.

## 'లేబర్‌కోడ్ రద్దు చేసే దాకా పోరాటం'

సత్తెనపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడుదాం అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పిలుపునిచ్చారు. పుతుంబాక భవన్ ఆవరణ లోప్రజాశక్తి ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు.



## వెడ్డింగ్ ఫొటోగ్రఫీలో రాయల శ్రీకాంత్‌కు బిజినెస్ ఎక్స్‌లెన్స్ పురస్కారం



వినుకొండ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: హైదరాబాద్ లో నిర్వహించిన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్స్ కార్యక్రమంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు ( వెడ్డింగ్ ఆల్బమ్ డిజైన్ ఎక్స్‌లెన్స్)ను నూజండ్ల మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన రాయల శ్రీకాంత్ అందుకున్నారు. వెడ్డింగ్ ఆల్బమ్ ఎడిటింగ్ రంగంలో తనకంటూ ప్రత్యేకమైన శైలి,సృజనాత్మకత,ఆధునిక టెక్నాలజీ వినియోగం,నాణ్యమైన అవుట్‌పుట్‌తో మంచి గుర్తింపు సంపాదించిన రాయల శ్రీకాంత్‌కు ఈ అవార్డు ప్రధానం చేయబడింది. ఈ సందర్భంగా రాయల శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన కస్టమర్లు టీమ్ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. శ్రీకాంత్ విజయం వెడ్డింగ్ ఎడిటింగ్ రంగంలో యువతకు ప్రేరణగా నిలుస్తుందని భవిష్యత్తులో ఈ రంగానికి మరింత గుర్తింపు ఉంటుందని నిర్వాహకులు అభినందించారు.

## 15న విహెచ్‌పి ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం



వినుకొండ, ఫిబ్రవరి10, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ వినుకొండ వారి ఆధ్వర్యంలో కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి కొండ చుట్టూ ద్విచక్ర వాహనములతో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విహెచ్‌పి ప్రతినిధులు తెలిపారు. మంగళవారం ఈ మేరకు గిరి ప్రదక్షిణకు సంబంధించిన కరపత్రాలను స్థానిక కొండమెట్ల వద్ద గల శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం వద్ద విడుదల చేశారు.

## దేశవ్యాప్త సమ్మెకు కదలిరండి: సిఐటియు

మాచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: భారతదేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు నేపథ్యంలో తాళ్లపల్లి పవర్‌గ్రిడ్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పల్నాడు జిల్లా నాయకులు బండ్ల మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి యత్నిస్తుందని ఆరోపించారు. కాంట్రాక్టు విధానాన్ని ప్రోత్సహించడం వల్ల కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనలు, సామాజిక భద్రత పథకాలు, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరణ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికులు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ గేట్ మీటింగ్‌లో సీఐటీయూ నాయకులు, కార్మికులు, పవర్‌గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ఏపీఆర్‌జేసీలో విద్యార్థుల గ్యాంగ్‌వార్

విజయపురిసౌత్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: క్రమశిక్షణకు మారు పేరు, ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందారు. ఐఏఎస్, ఐపీఎస్, డీజీపీ, డాకర్లు, లాయర్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది ఇక్కడ చదువుకున్న వారే. ఆ కళాశాల నేడు రణరంగ యుద్ధభూమిని తలపించేలా మారింది. వివరాల్లోకి వెళితే నిన్న రాత్రి సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థుల మధ్య రగిలిన చిచ్చు చివరికి కొంత మంది విద్యార్థుల పాలిట శాపంగా మారిందది. విద్యార్థి వెంకటేశ్వర్లు నాయక్ కంటికి బలమైన గాయమైంది. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అనంతరం గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి చంద్రశేఖర్ తలకు తీవ్రమైన గాయమైంది. దీంతో సీటీ స్కాన్‌కి పంపిచారు. మరో ముగ్గురు విద్యార్థులు శ్రీనివాస్, యశ్వంత్, నిరంజన్‌కుమార్‌ల తలలకు గాయాలు కాగా ఆసుపత్రిలో వైద్యం చేయించారు. మరికొందరికి కాళ్లకు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ తంతు జరిగింది. మాచర్ల మండలంలోని విజయపురిసౌత్‌లో పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో. ఆదివారం జరిగిన ఫేర్వెల్ పార్టీ రోజు జరిగిన చిన్న గొడవ చిలికి చిలికి గాలివానగా మారింది. సోమవారం రాత్రి రెండు గ్రూపులుగా విడిపోయి సైన్స్, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు గోనె సంచులలో, బకెట్లలో రాళ్ల నింపుకుని తమ గదులలో ఉంచుకొని అర్థరాత్రి రాళ్ల వర్షం కురిపించారు. అక్కడ ఉన్న కొంతమంది విద్యార్థులకు ఏం జరుగుతుందో తెలిసేలోపే విద్యార్థులకు గాయాలయ్యాయి. విద్యార్థుల మధ్య చిచ్చు పెట్టి వాళ్లని రెచ్చగొట్టి ప్రేరేపించింది ఎవరు? లాభం ఎవరికి? మరి ఇంత దారుణాలు జరుగుతున్నా కళాశాల ప్రిన్సిపల్ ఏం చేస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాని ప్రశ్న. విషయం తెలుసుకున్న విజయపురిసౌత్ ఎస్సై అశోక్ కళాశాలను సందర్శించి గొడవకు గల కారణాలను విద్యార్థులను విచారించి కౌన్సిలింగ్ ఇచ్చారు. జరిగిన విషయంపై ఆసుపత్రిలో వార్త ప్రతినిధి కళాశాల సిబ్బందిని అడగగా విద్యార్థులు జారి పడ్డారని సమాధానం చెప్పడం విశేషం.



## కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన జెసి సంజనా సిన్హా



మాచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు దిశగా చర్యలు వేగం పుంజుకున్నాయి. స్థానిక ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ కళాశాల వెనుక ప్రతిపాదిత స్థలాన్ని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా మంగళవారం పరిశీలించారు. నేషనల్ హైవే సమీపంలో విద్యాసంస్థ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, మౌలిక వసతులు, రాకపోకల సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్డు భద్రతా చర్యలతోపాటు సరైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాచర్ల ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చెందుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. స్థల పరిశీలనలో గురజాల ఆర్డీవో మురళి, తహశీల్దారు కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఎంఈఓ అల్లి సురేష్ పాల్గొన్నారు.

## మంచికల్లులో దోమల నియంత్రణపై అవగాహన



మాచర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: మాచర్ల మలేరియా సబ్ యూనిట్ పరిధిలోని మంచికల్లు గ్రామంలో హెల్త్ అసిస్టెంట్ డి.మురళీధర్ ఆధ్వర్యంలో దోమల నియంత్రణ చర్యలు మంగళవారం చేపట్టారు. ఆశ కార్యకర్తలు అదాంబి, శాంతి, కుమారి, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అచ్చంపేటలో బైక్ ర్యాలీ



అచ్చంపేట, ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త):కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రవేశపెడుతున్న కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలంటూ అచ్చంపేటలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అచ్చంపేట మెయిన్ రోడ్‌లో సాగిన ఈ ర్యాలీ కార్మిక సంఘాల నినాదాలతో మార్మోగింది. సీఐటీయూ నాయకులు టి. హనుమంతరావు, ఆర్. వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు షేక్ బుజ్జి, ఎస్. ఏడుకొండలు, మాజీ ఎంపీపీ రాంకోటేశ్వరావు నాయక్, వీఆర్‌ఏలు కె. సుబ్బారావు, కిషోర్, పంచాయతీ కార్మికులు పి. ప్రసాద్, వై. కృష్ణ, కె. యేసయ్య, దేవదానం, స్వామి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధిలో 'ప్రత్తిపాటి' మార్క్...



యడ్లపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ఆంధ్రుల పౌరుషానికి నిలువుటద్దంలా నిలిచిన కొండవీడు కోట గోడలు నేడు మళ్ళీ ఆనాటి రాజసంతో పులకించిపోయాయి. రెడ్డి రాజుల పాలనలో హిందూ సామ్రాజ్య రక్షణ కవచంలా నిలిచిన ఈ గిరిదుర్గం, శతాబ్దాల యుద్ధ గాయాలను మాన్పుకుని ఇప్పుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో "కొండవీడు ఫెస్ట్" వేదికగా తన వైభవాన్ని చాటిచెప్పింది. కొండవీటి కోట రెడ్డి రాజుల అపూర్వ వైభవాన్ని చాటి చెబుతూ రెండు రోజుల పాటు ఉత్సవాలు చరిత్రకు జీవం పోసిన మహత్తర ప్రయత్నం ప్రత్తిపాటిది.

## సాంబశివరావుకు సీపీఎం శ్రేణుల ఘననివాళి



యడ్లపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : సీపీఎం యడ్లపాడు శాఖ సీనియర్ సభ్యులు,కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితభావంతో సేవలందించిన ముత్తవరపు సాంబశివరావు (పెద్ద సాంబయ్య) (77) సోమవారం ఉదయం స్వగృహంలో కన్నుమూశారు. నాయకులు పోపూరి సుబ్బారావు, కారుచోల రోశయ్య, జరుగుల శంకర్రావు, నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు పద్మారావు, గోగడ హరిబాబు, కొమ్మినేని నాగేశ్వరరావు, నంబూరు నాగేశ్వరరావు వేదిక అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు, ముత్తవరపు రామారావు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, ఎల్లమంద పుల్లయ్య, ముత్తవరపు సీతారామయ్య, పోపూరి పుల్లారావు,తదితరులు నివాళులర్పించారు.

## వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలి : బందగీ సాహెబ్



పెదకూరపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: గ్రామ రెవెన్యూ సహాయకుల సమావేశం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. రాష్ట్ర విఆర్ఏ సంఘం అధ్యక్షులు బంద్గీ సాహెబ్ పాల్గొని తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు. ఎనిమిది సంవత్సరాల నుండి వీఆర్‌ఏలకు జీతాలు పెంపు లేదని పే స్కేలు జీతాలు అమలు చేయాలని కోరారు. సీనియార్టీ ఉన్న వీఆర్‌ఏలకు వీఆర్వో పదోన్నతి కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న అటెండర్ నైట్ వాచ్మెన్ పోస్టులను 70 శాతం విఆర్ఏల కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షురాలు మల్లేశ్వరి, మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శి అశోక్ కోశాధికారి శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సుశీల అనూష ప్రసాదు వెంకయ్య రామారావు చిట్టిబాబు సీతారామరాజు రాంబాబు అప్పారావు భద్రాచలం శ్రీను వెంకట్రావు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**రేపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యురాలు ఎం.పద్మజ అన్నారు. మంగళవారం పట్టణంలోని రేపల్లె శాఖా గ్రంథాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్‌లు, గ్రంథాలు, శిక్షణా ఫౌండేషన్ కంప్యూటర్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. చారిత్రాత్మకమైన గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## మహాశివరాత్రికి రావాలని మంత్రి అనగానికి ఆహ్వానం

**రేపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి కార్యక్రమం ఈ నెల 15వ తేదీ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమ్మూరి సత్యనారాయణ, ధర్మకర్త బొందలపాటి మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పొన్నాల కాలువ కష్టాలకు మోక్షం

### అభివృద్ధికి మంత్రి జనార్ధన్ రెడ్డి పచ్చజెండా.. నిధుల విడుదలకు హామీ

**బాపట్ల. ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అనాదిగా అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నతీర ప్రాంత గ్రామాలకు ఊరట లభించనుంది. కర్లపాలెం మండలంలోని పొన్నాల కాలువ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించింది. ఈ కాలువ ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సంబంధిత శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు పొన్నాల కాలువ ఉధృతితో తీర ప్రాంత గ్రామాలైన పెదగొల్లపాలెం, ప్యార్లిపాడు, తుమ్మలపల్లి, నర్రావారిపాలెం, కట్టవాడ ప్రజలు వణికిపోతున్నారు. కాలువ కట్టలు బలహీనంగా ఉండటంతో భారీ వర్షాలకు నీరు పొంగిపొర్లుతోంది. ప్రధాన రహదారులు జలమయం కావడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోతోంది. ఐదు గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడమే కాకుండా, పంట పొలాలు సైతం దెబ్బతింటున్నాయి. రూ. 3.75 కోట్లతో ప్రతిపాదనలుఈ సమస్య తీవ్రతను వివరిస్తూ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మంగళవారం ఆయన చాంబర్లో మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూకాలువ గట్లను పటిష్టం చేయడంతో పాటు, రహదారి ఎత్తును పెంచడం ద్వారా రైతులకు, సామాన్య ప్రజలకు కలిగే ఉపయోగాన్ని వివరించారు. ఇందుకోసం రూ. 3.75 కోట్ల అంచనాతో రూపొందించిన ప్రతిపాదనలను మంత్రికి అందజేశామన్నారు. సారవంతమైన భూములున్న ఈ ప్రాంతంలో రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించాలన్నా, అత్యవసర సమయాల్లో ప్రయాణాలు చేయాలన్నా పొన్నాల కాలువ పెద్ద అడ్డంకిగా మారిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే వేలాది మంది రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని ఆయన తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. మంత్రి హామీతో తీర ప్రాంత గ్రామాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాల కాలంగా పడుతున్న ఇబ్బందులకు త్వరలోనే మోక్షం కలగనుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



# స్వచ్ఛ 'రేపల్లె' లక్ష్యసాధనకు దిశానిర్దేశం

**రేపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకుల పోటీకే పరిమితం కాకుండా నగర పరిశుభ్రత, ప్రజారోగ్యం, పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచే సమగ్ర కార్యక్రమంగా గురి ్తంచాలని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు అన్నారు. మంగళవారం రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్స్, సచివాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి కార్యదర్శి, రిసోర్స్ పర్సన్ తమ పరిధిలో చేపట్టే ప్రతి కార్యాచరణ స్వచ్ఛ సర్వేక్షణ స్కోరింగ్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందన్నారు. వ్యర్థాల తొలగింపు, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, క్షేత్రస్థాయి అమలు, సరైన డాక్యుమెంటేషన్, ప్రజలలో చైతన్యం వంటి అంశాలను ప్రాధాన్యతతో అమలు చేయాలని ఆయన వివరించారు. సమిష్టి కృషితో స్వచ్ఛ సర్వేక్షణలో ఉత్తమ ర్యాంకింగ్ సాధించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకుడు హరీష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ఉత్తమ ఆచరణలను అనసరించి విధులలో బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ర్యాంకింగ్ సాధించేందుకు శిక్షణ దోహదపడుతుందని హరీష్ పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని లైవ్‌లో పర్యవేక్షించిన విజయవాడ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి, ఆర్డీఎంఏ, సిడిఎంఎ అధికారులు స్వచ్ఛ రేపల్లె లక్ష్య సాధనకు అవసరమైన దిశా నిర్దేశం చేశారు.



## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

**బాపట్ల. ఫిబ్రవరి 10. ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్నికి సంబంధించి రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే నులి పురుగులను కచ్చితంగా నిర్మూలించాలన్నారు. ఈనెల 17వ తేదీన జిల్లా స్థాయిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మూడు నుంచి 18 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఒకేషనల్ విద్యాసంస్థలు, బాలల సంరక్షణ కేంద్రాలు, బాలసదన్, నర్సింగ్ కాలేజీ, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు, పారా మెడికల్, ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలలు, బడి బయట ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 3,29,850 మంది చిన్నారులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇదే క్రమంలో చేతులు శుభ్రంగా కడుగుకోవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పోషణ లోపం ఉన్న వారికి తప్పనిసరిగా ఈ మాత్రలు ఇవ్వాలన్నారు. అలాగే రక్తహీనత నివారణపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఒకే రోజు దేశమంతా మందులు పంపిణీ జరుగుతుందని, విద్యార్థులు భోజనం చేసిన తదుపరి ఇవ్వాలన్నారు. వాటిని నమిలి మింగాలనే అంశంపై అవగాహన కల్పించాలన్నారు. భోజనం చేసిన తదుపరి అర్థగంట లోగానే మాత్రలు వేసుకునేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించే బాధ్యత అధికారులు, ప్రధానోపాధ్యాయులు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఇన్చార్జి డిపిఓ లవన్న, డి ఆర్ డి ఏ పీడీ బి.సింగయ్య, డీఈవో శ్రీనివాస్ సింగ్, మలేరియా అధికారి సోమ్లా నాయక్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## కార్మిక సంఘాల ర్యాలీ

**రేపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షోభానికి కారణమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్మిక సంఘాల నేతృత్వంలో కారి ్మకులు రేపల్లె పట్టణంలో వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సంఘటితంగా కార్మికులు పాల్గొని నిరసన తెలియజేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు సిహెచ్.మణిలాల్, ఎఐటియుసి నాయకుడు కోన శ్రీనివాసరావు, ఆయా సంఘాల నాయకులు ఎస్.వాణి, డి.ప్రభాకర్‌రావు, పి.భిక్షాలు, ఎల్.బాబు, యు.రామకృష్ణ, సిహెచ్.ప్రకాష్, కె.ఆశీర్వాదం, మున్సిపల్, ముఠా, అంగన్‌వాడీ, ఆటో, భవన నిర్మాణ తదితర రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగివుండాలి

**నగరం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగివుండాలని నగరం ఎస్.ఐ బార్గవ్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో రేపల్లే సబ్‌డివిజన్ శక్తి టీమ్ ,నగరం ఎస్.ఐ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోక్సో చట్టాలు ,డ్రగ్స్‌పై విద్యార్థులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. విద్యార్థులు తలచుకుంటే ఏదైన సాధించవచ్చని ,విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు. సమాజంలో ఎంజరుగుతుందో విద్యర్థులు తెలుచుకుని దానికి తగ్గ నడవడిక నేర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, రెగ్యులేషన్స్ గురించి తెలుసుకుని నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిని ్సపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ,ఉపాధ్యయులు ,విద్యార్థులు, శక్తి టీమ్ తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షల ద్వారా వ్యవసాయం లాభదాయకం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** భూమిలోని సారం తెలుసుకుని అందుకు అనుగుణంగా సేంద్రియ ఎరువులు వాడితే పంటలు లాభదాయకమని ప్రకృతి వ్యవసాయ మండల కో ఆర్డినేటర్ శివకుమారి అన్నారు. మంగళవారం మండలం లోని కూచినపూడిలో భూసారపరీక్షల కోసం మట్టి నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ మిషన్ అండ్ నేచురల్ ఫామింగ్ పథకం క్రింద మండలంలోని అన్ని గ్రామాలలో 400 చోట్ల భూసార పరీక్షలకు నమూనాలు సేకరించనున్నామన్నారు. భూసార పరీక్షల వల్ల భూమిలో ఉదజని సూచిక, లవణ గాఢత, భూమి స్వభావం తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి సుబ్బారావు, సంధ్య, నాగపద్మజ తదితరులు పాల్గొన్నారు.



### అధికంగా రసాయన ఎరువులు

## వాడకూడదు

**కొల్లిపర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అధికంగా రసాయనిక ఎరువులను వాడడం వలన నేలలోని సేంద్రీయ కర్బనం తగ్గుతుందని నేలలు సమస్యాత్మకంగా మారతాయని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మంగళవారంమండలంలోని తూములూరు, దావులూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మొక్కజొన్న ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సిఫారసు మేరకే రసాయన ఎరువులు వినియోగించాలన్నారు. రసాయన ఎరువులను తగ్గించి జీవన ఎరువులను వినియోగించాలని ఆయన చెప్పారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు ఎప్పుడైనా ఎక్కడైనా వినియోగించుకోవచ్చన్నారు. డ్రోన్ల ద్వారా పురుగు మందులు, ఎరువులను చల్లడం వలన ప్రయోజనం ఉంటుందన్నారు. ఒకే యాప్‌లో అనేక సేవలను పొందవచ్చన్నారు. అద్దెకు డ్రోన్ సేవలు అభిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమయం, కూలీల ఆదా అవుతుందన్నారు. సులభంగా పొలానికి పురుగు మందులు, ఎరువులను పిచికారీ చేసుకోవచ్చన్నారు. అధిక ఖచ్చితత్వం సమర్థత కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పంట పెట్టుబడులను తగ్గించుకోవచ్చునని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



# పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

### -9 మంది జూదరుల అరెస్ట్.. లక్షకు పైగా నగదు స్వాధీనం 4 బైకులు, 9 మొబైల్ ఫోన్లు సీజ్

**బాపట్ల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** జిల్లాలో పేకాట, కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూజిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. కర్లపాలెం పరిధిలోని ఓ పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి చేసి, భారీగా నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక డంపింగ్ యార్డ్ పరిసరాల్లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిం దన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 112 ద్వారా అందిన ఈ ఫిర్యాదుపై కర్లపాలెం ఎస్.ఐ ఎస్. రవీంద్ర తన సిబ్బందితో కలిసి తక్షణమే స్పందించి నిర్దేశిత ప్రాంతంపై ఆకస్మిక దాడి నిర్వహించి, జూదం ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారన్నారు. ఈ దాడిలో నిందితుల నుంచి రూ. 1,02,150/, మొబైల్ ఫోన్లు 9,4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికే పలు అనుమానాస్పద ప్రాంతాలను గుర్తించామని, డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా నిరంతరం నిఘా ఉంచుతున్నామన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 112 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. సమర్థవంతంగా పనిచేసి జూదరులను పట్టుకున్న కర్లపాలెం ఎస్.ఐ మరియు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## మహాశివరాత్రికు ప్రత్యేక బస్సులు

### ఆర్టీసి మేనేజర్ రాజశేఖర్

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):** ఫిబ్రవరి15 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా, భక్తుల రద్దీ దృష్ట్యా తెనాలి డిపో నుండి ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. తెనాలి నుండి ప్రముఖ దైవ క్షేత్రాలైన గోవాడకు 25 సర్వీసులు అలాగే క్వారికి 27 సర్వీసులు నడపనున్నట్లు ప్రతి మూడు నిమిషాల కోసారి బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే భక్తులు తమ భద్రత దృష్ట్యా తక్కువ ఖర్చుతో ప్రయాణించే సౌలభ్యం కలిగిన ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణం చేయాలని పండుగ వేళ రద్దీగా ఉండే ప్రైవేటు సర్వీసులను ఆశ్రయించకుండా ఆర్టీసీని ఆదరించాలని డిపో మేనేజర్ రాజశేఖర్ సూచించారు.



## తహశీల్దార్ కార్యాలయ నిర్మాణానికి

# అదనపు నిధులివ్వండి

### మంత్రి అనగానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విన్నపం

**బాపట్ల. ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పిట్టలవాని పాలెం మండల తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులను మంజూరు చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారిని కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే, ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ పిట్టలవాని పాలెం మండల ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన నూతన భవన పనులు, గత కొంతకాలంగా నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పాత భవనంలోనే కార్యకలాపాలు సాగుతుండటంతో అటు రెవెన్యూ సిబ్బందికి, ఇటు పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేసి, నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి, నిధుల విడుదలపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో హెచ్‌యం మృతి చెందడం బాధాకరం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** రోజు లాగా విధులకు బైక్ పై వెళుతూ పాఠశాల హెచ్‌ఎం ఏ.శ్రీనివాసరావు మృతి చెందడం చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారుచీరాల మండలం, గవిని వారి పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్ యం గా పని చేస్తున్న అంగిరేకుల శ్రీనివాసరావు రోజు లాగా మంగళవారం ఉదయం తన ఇంటి నుండి బైక్ పై పాఠశాలకు వెళుతుండగా కేబుల్ వైర్ మెడకి తగలడంతో బైక్ మీద నుంచి కిందపడి మరణించడం చాలా బాధాకరమన్నారు ఈ సందర్భంగా హెచ్ యం మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు విద్యాశాఖలో గత కొన్ని సంవత్సరాలుగా పిల్లలకు విద్యాబోధన చేస్తూ మంగళవారం విధిరాత వల్ల రోడ్డు ప్రమాదంలో హెచ్ యం మరణించడం చాలా బాధాకరమని హెచ్‌ఎం మృతికి జిల్లా విద్యాశాఖ తరఫున అధికారులు సిబ్బంది అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు

## ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్

చెరుకుపల్లి ,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థినీ విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు కూడా ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గుళ్ళపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలో డీ గ్రేడ్ స్థాయిలో ఉన్న విద్యార్థులను బి గ్రేడ్ కు తీసుకువచ్చే విధంగా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి చైతన్య పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. గుల్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కేంద్రంగా ఎంపిక చేసి ఎనిమిది మండలాలలోని 160 మంది పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకువచ్చి చదువు పట్ల శ్రద్ధ పెంచి వారు కూడా ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చొరవ తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు. గుల్లపల్లి కేంద్రంగా కొల్లూరు, వేమూరు ,భట్టిప్రోలు, నిజాంపట్నం ,చెరుకుపల్లి, నగరం ,రేపల్లె ,అమర్తలూరు మండలాల్లోని 160 మంది డి గ్రేడ్ విద్యార్థులను కనీసం బి గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక శిక్షణ తరగతులు ఉపాధ్యా యులుతో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరి కొన్ని రోజులు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులు వెనుకబడి ఉండడానికి కారణాలను వారి యొక్క తల్లిదండ్రులతో సమీక్షించి తెలుసుకొని వారిపై ఒత్తిడి లేకుండా ఎలా చదువు కోవాలి...? తద్వారా ఒత్తిడిని ఏ విధంగా అధిగమించాలి అనే విషయాలను కూడా ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థికి వివరించి ఫలితాలు సాధించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఈవో డి శ్రీనివాస్, ఆర్డీఓ రామలక్ష్మి ,డిప్యూటీ డిఇఓ శివ బాబు, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి ,ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, ఎంఈఓ లు నవీన్ కుమార్ ,లాజర్ ,హెచ్ఎం కవిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంచినీరు,పండ్లు పంపిణీ

**కొల్లిపర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** విద్యార్థులకు దాతల ప్రోత్సాహం లభించడం ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లేశ్వరి అన్నారు. మంగళవారం మండలంలోని తూములూరు, కొల్లిపర ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలలో అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ మదిర షానూన్ అందజేసిన వాటర్ బాటిల్స్, పండ్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరి మాట్లాడుతూ నిరుపేదల విద్యార్థులకు దాతలు సహాయం చేయడం ముదావహమన్నారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ మదిర షానూన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు చదివితే అన్ని రంగాలలో ముందంజలో ఉండటానికి అవకాశం ఏర్పడు తుందన్నారు. ఆయా కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు అలివేలు కుమారి, సువర్ణకుమారి, కేధార్‌నాధ్, జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మదిర ప్రభుదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పట్టణంలో నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్, ఫిబ్రవరి10, (ప్రభాతవార్త): విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు విద్యుత్ లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలు తొలగింపు కారణంగా, తెనాలి పట్టణ పరిధిలో గంగానమ్మపేటలోని గంటా వారి వీధి, మోతబావి, తాడిబోయిన వారి వీధి, వేణుగోపాల స్వామిగుడి వీధి, హెచ్డిఎఫ్సి బ్యాంక్ రోడ్డు మరియు నెహ్రూ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఏపీసిపి డిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా మనవి చేస్తున్నామన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలో మధ్యాహ్న భోజన పథకంపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మండల విద్యాశాఖ అధికారిణి ఝాన్సీలత ఆదేశించారు. మంగళవారం మండలం లోని కొల్లిపర, తూములూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. వంట వండే విషయంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తే ఏజన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులు చర్చించాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సరే తన దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తానని ఝాన్సీలత స్పష్టం చేశారు.



# బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా,భోజన, వసతి సౌకర్యాలు కల్పించేలా విధులు బాధ్యతగా నిర్వహించాలి

## మంత్రి సవిత

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజన, వసతి సౌకర్యాలు కల్పించేలా సంక్షేమ శాఖ అధికారులు నిబద్ధతతో బాధ్యతగా విధులు నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు. మంగళవారం స్థానిక గుంటూరు వైద్య కళాశాల ఎదుట ఉన్న ఏపీఎన్జీవో కల్యాణ మండపంలో రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత, రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఎక్స్ అఫిషియల్ సెక్రటరీ సత్యన్నారాయణ ప్రాంతీయ జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు,సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహాల నిర్వహణ,రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనపై ప్రాంతీయ జిల్లాలైన గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల వసతి




గృహ సంక్షేమ అధికారులతో జిల్లాల వారీగా, వసతి గృహాల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. వసతి గృహాల్లో డైట్ మెనూ అమలు, మంచినీటి సరఫరా,వార్డెన్ల పనితీరుపై పబ్లిక్ పెర్సెప్షన్ లో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన వసతి గృహాల సంక్షేమ అధికారులు పనితీరు మార్చుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహాల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వెనుకబడిన తరగతులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గత ప్రభుత్వంలో ఉన్న రూ. 110 కోట్ల డైట్ చార్జీల బకాయిలు చెల్లించడంతోపాటు, ఇప్పటి వరకు అన్ని వసతి గృహాల డైట్ చార్జీలను పెండింగ్ లేకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థుల సైతం తమ పిల్లలుగానే భావించి సంక్షేమ అధికారులు వారికి సక్రమంగా డైట్ అమలు చేయడంతో పాటు, నాణ్యమైన విద్యను అందించేలా ఇతర శాఖలకు ఆదర్శంగా పనిచేయాలన్నారు. కొంతమంది సంక్షేమ అధికారుల నిర్లక్ష్యమైన పనితీరు వల్ల మొత్తం శాఖకే చెడ్డ పేరు తెస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 397 వసతి గృహాలకు రూ. 13.10 కోట్లతో , జిల్లాలోని మినరల్ ఫండ్స్ దాదాపు రూ. 30 కోట్లతో మౌలిక సౌకర్యాలు ,మరమ్మత్తులు చేయటం జరిగిందన్నారు. మరిన్ని మౌలిక సౌకర్యాల కోసం ఎస్ఎస్సీఐ నిధులు రూ. 20 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా రూ. 20 కోట్లతో యూపీఎస్ లు, సురక్షితమైన తాగునీరు కోసం రూ. 15 కోట్ల తో ఆర్వో ప్లాంట్లు, రూ. 6 కోట్లతో దోమల నివారణకు మస్కిటో ప్రూఫింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ నిధులతో 971 మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూరు శాతం వాటి అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. కిచెన్లలలో రూ. 20 కోట్ల తో వంట సామాగ్రిని సమకూర్చడం జరిగిందని, భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. విద్య విలువ తెలిసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో వసతి గృహాల్లోనూ సూపర్ ఫైవ్ రైస్ ను అందిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో పరిశుభ్రత కోసం 1300 మంది శానిటేషన్ వర్కర్లను, విద్యార్థులకు అనుగుణంగా కామటి, కుక్ లను నియమించుకునేందుకు 142 అదనపు పోస్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులకు వాహనాల అలెవెన్సులు అందిస్తున్నామన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలకు రూ. 500 కోట్ల తో 10 నూతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వసతి గృహాల్లోని పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా వార్డెన్లు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్లో లెర్నింగ్ విద్యార్థులకు మరింత శిక్షణ అందించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిశితంగా పరిశీలిస్తున్నారని, ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకునేలా సూచనలు అందిస్తున్నారని అన్నారు. వసతి గృహాల్లో పారిశుద్ధం సక్రమంగా పర్యవేక్షించాలని, డైట్ ఖచ్చితంగా అమలు చేయాలని, సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు.. విద్యార్థులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరు కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు. విద్యార్థుల భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేసేలా తీర్చిదిద్దేందుకు సంక్షేమ అధికారులు కృషి చేయాలన్నారు.



రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాల్లో మెను అమల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా బిసి సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేసి, సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్చార్జి వార్డెన్లు ఉన్న వసతి గృహాల నిర్వహణను ఎబీసీడబ్ల్యుసీలు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేసేలా.నాణ్యమైన విద్య బోధన, వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా వార్డెన్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.. బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫిషియల్ కార్యదర్శి సత్యన్నారాయణ రాజు మాట్లాడుతూ పబ్లిక్ పెర్సెప్షన్ వసతి గృహాల మరింతగా మెరుగుపర్చుకోవాలి. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిన అంశాలను వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.శానిటేషన్ నిరంతరం పర్యవేక్షించాల న్నారు. పదవ తరగతిలో స్లో లెర్నింగ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు కృషి చేయాలి అన్నారు

బీసీ సంక్షేమ శాఖ మినిస్ట్రీయల్ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత ఆవిష్కరించారు మంత్రి ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు.

సమావేశంలో వెనుకబడును తరగతుల సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ మాధవి లత, జాయింట్ డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రాజు, గుంటూరు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి,గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, వెస్ట్ గోదావరి, ప్రకాశం, మార్కాపురం, ఎస్ పీ ఎస్ ఆర్ నెల్లూరు జిల్లాల బీసీ సంక్షేమ అధికారులు, సహాయ బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల బందోబస్తు పై పోలీసు అధికారుల సమీక్షా సమావేశం

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠీతో కలిసి అసెంబ్లీ సమావేశాల బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తుళ్లూరు డీఎస్పీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. బందోబస్తులో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి తనకు కేటాయించిన విధులను శక్తి వంచన లేకుండా నిర్వర్తించాలని, సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.విధి నిర్వహణ ప్రాంతంలో ఏవైనా అనుకోని సంఘటనలు సంభవించిన వెంటనే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కి సమాచారం అందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.వెలగపూడి





సచివాలయంలో బుధవారం నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పైలు మరియు పైస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఎస్పీ మాట్లాడుతూ, వీవీఐపీ,వీఐపీలు హాజరయ్యే అసెంబ్లీ సమావేశాలు అత్యంత సున్నితమైనవని, కాబట్టి ప్రతి ఒక్కరు అనే సూత్రాన్ని అనుసరిస్తూ దృఢంగా, కానీ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి సెక్టార్‌లో విధులు నిర్వర్తించే అధికారులు తమ బాధ్యతలపై పూర్తి అవగాహనతో, పక్క సెక్టార్ల అధికారులతో సమన్వయంగా పనిచేయాలని ఆదేశాలు జారీచేశారు.ఏదైనా ఆకస్మిక ఘటన చోటు చేసుకున్నప్పుడు పక్క సెక్టార్ల సిబ్బంది వెంటనే స్పందించి సహకరించాలని చెప్పారు.వీవీఐపీ మార్గాలు క్లియర్‌గా ఉంచి ట్రాఫిక్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ పార్కింగ్ నివారించడానికి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని సూచనలు చేశారు.సున్నిత ప్రాంతాల్లో స్పెషల్ సెక్యూరిటీ టీమ్స్, బీడీ టీమ్స్ ద్వారా ముందస్తు విధ్వంస నిరోధక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.అసెంబ్లీ గేట్ల వద్ద డీఎస్పీ స్థాయి అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించామని, గేట్ల ద్వారా ప్రవేశం క్రమబద్ధంగా కొనసాగాలని తెలిపారు.పార్కింగ్ ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండి వాహనాలను క్రమంగా నిలిపించాలనీ, అవసరమైన చోట సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బందోబస్తు విధులకు హాజరయ్యే సిబ్బంది శుభ్రమైన యూనిఫాం ధరించి, ఐడీ కార్డులు, లాఠీలు, విజిల్స్, బాడీ వోర్న్ కెమెరాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు.కమ్యూనికేషన్ వ్యవస్థపై నిరంతరం దృష్టి సారించి, ఏవైనా అసాధారణ ఘటనలు జరిగితే వెంటనే కమ్యూనికేషన్ కంట్రోల్‌కి సమాచారం అందించాలని పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల ప్రారంభ దినం కావున రాష్ట్ర గవర్నర్, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంకటపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం సమావేశాలకు హాజరవుతారని తెలిపారు.ఈ ఇద్దరు వీవీఐపీల పర్యటనల దృష్ట్యా ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఏటీవీ రవికుమార్ (లి వీ),ఏ. హనుమంతు (తిళి), తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, తుళ్లూరు సీఐ శ్రీనివాసరావు,ఇతర డీఎస్పీలు, సీఐలు, ఎస్పైలు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పెదనందిపాడు, కాకుమానులలో ఆటో ప్రచారం నిర్వహించిన ప్రజా సంఘాలు

పెదనందిపాడు ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ఆటో మైక్ ప్రచారాన్ని, ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. పెదనందిపాడు మండలంలో ఆటో ప్రచార జాతాను సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ జండా ఊపి ప్రారంభించారు. పెదనందిపాడు మండలంలోని నాగులపాడు, పెదనందిపాడు, పవిడివారిపాలెం, పుసులూరు, కట్రపాడు, గోగులమూడి, రావిపాడు, జి జి పాలెం, ఏబీ పాలెం, వరగాని, పాలపర్రు, అన్నవరం, ఉప్పలపాడు, జరుగులవారి పాలెం, కాకుమాను మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కొండపాటూరు, కాకుమాను, బి.కె పాలెం, గరికపాడు గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ, సిఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని పేర్కొన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ప్రవేశపెట్టిందని. కార్మికులకు ఉన్న కనీస వేతనం, పని గంటలు, సామాజిక భద్రత, సమ్మె హక్కు వంటి అంశాలలో ఇప్పటివరకు ఉన్న హక్కులను లేకుండా చేస్తుందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు మార్చారన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి, నిధుల కేటాయింపులు తగ్గించి, రాష్ట్రాల మీద అదనపు భారాలు వేశారన్నారు. అంగన్వాడి లకు గత ప్రభుత్వంలో సమ్మె సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. నిత్యవసర ధరలు నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారని, సామాన్య మధ్యతరగతి ప్రజలు ధరల భారాలతో అవస్థ పడుతున్నారని తెలిపారు. పెట్టుబడుదారులకు వేల కోట్ల రాయితీలు ఇస్తూ, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. రైతులకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, పంటల భీమా పథకాన్ని ప్రభుత్వాలే ఉచితంగా అమలు చేయాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గం అని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ఫిబ్రవరి 12 న జరుగుతున్న సమ్మెలో కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 12 వ తేదీ ఉదయం 10 గంటలకు పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం వద్ద సమ్మె ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, కర్లపూడి ప్రసాదు, షేక్ రమణ తదితరులు పాల్గొన్నారు.



# దూరవిద్య బలోపేతంతో పూర్వ వైభవం : డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు తమవంతు కృషిచేసి దూరవిద్యా కేంద్రానికి పూర్వవైభవం తీసుకురావాలని డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు కోరారు. వర్సిటీ ఆర్థికాభివృద్ధిలో దూరవిద్య కీలకంగా ఉందన్నారు. దూరవిద్య ద్వారా వస్తున్న ఆదాయం వర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందన్నారు. వర్సిటీ కుటుంబంగా ఉన్న మనం సమిష్టిగా వర్సిటీ అభివృద్ధికి నిరంతరం శ్రమిద్దామన్నారు. వ్యక్తిగత అంశాలు పక్కనపెట్టి అందరుకలిసి దూరవిద్య కేంద్రాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యతోపాటు విలువలతో కూడాన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని కోరారు.

**ఎంబిఏ, ఎంసిఏ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల**

ఏఎన్‌యు దూరవిద్య ద్వారా ఎంబిఏ, ఎంసిఏ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండేళ్ళ ఎంబిఏలో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ కోర్సు ఉత్తీర్ణత సాధించిఉండాలన్నారు. అలాగే 10/ఇంటర్/డిగ్రీ ఏదైనా కోర్సులో మాథమాటిక్స్ చదివిఉండాలన్నారు. ఎంసిఏలో కోర్సులో డిగ్రీలో తప్పనిసరిగా మాథమాటిక్స్ చదివిఉండాలని, కనీసం ఇంటర్‌లోనైనా మాథ్స్ చదివి ఉండాలన్నారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు మార్చి 8న ఏఎన్‌యు ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. అయితే ఏపి ఐసెట్ రాసిన వారికి ర్యాంకు పొందిఉంటే నేరుగాప్రవేశాలు పొందిఉండాలన్నారు. వివరాలకు దూరవిద్యా కేంద్రం వెబ్‌సైట్ www.anucde.info, 984847744, 08632346323 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే పీజీ లో సైన్స్, ఆర్ట్స్ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు.

# విద్యార్థుల స్టార్టప్‌కు ఆర్థికాభివృద్ధి చాలా ముఖ్యం

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** విద్యార్థుల స్టార్టప్ డెవలప్మెంట్ లో ఫైనాన్షియల్ గ్రోత్ అనేది చాలా ముఖ్యమని కిట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని ఇంజనీరింగ్ పాడు గ్రామం వద్ద ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం



సి.ఎస్.ఈ ఏ.ఐ. ఎం.ఎల్ మరియు డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 51మంది విద్యార్థులకు ఎన్ఐఎస్ఎం మరియు వివృతి వారి ఆధ్వర్యంలో రెండు రోజుల ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ ఇంజనీర్స్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో చిలుకూరి విజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు ఫైనాన్షియల్ ఇన్వెస్ట్మెంట్ ఆపర్చునిటీస్ గ్రోత్ మార్కెట్ ఎనాలసిస్ మ్యూచువల్ ఫండ్స్ పై అవగాహన కల్పించారు. ఒక వ్యక్తి కొత్త ప్రాజెక్టును ప్రారంభించాలనే ఆలోచన ఉన్నప్పుడు అనేక అంతర్గత మరియు బాహ్య అంశాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలు వారి వ్యక్తిత్వ లక్షణాలు నుండి మరియు బాహ్య వాతావరణంతో అనుసంధానించబడి ఉండాలని సూచించారు. ఆది వారి కెరీర్ మార్గాన్ని బలంగా ప్రభావితం చేస్తుందని వివరించారు. స్వీయ ప్రేరణ అనేది వ్యవస్థాపక ఉద్దేశాన్ని లైన్ లో ఉంచే ముఖ్యమైన అంశం అన్నారు. వ్యాపారం ప్రారంభించడానికి కుటుంబం నుండి ఆర్థిక మరియు నైతిక మద్దతు, స్వీయ ప్రేరణ, తోటి వారి ప్రభావం మరియు సంస్థాగత మద్దతు వ్యవస్థాపక ఉద్దేశాన్ని సానుకూలంగా ప్రభావితం చేస్తాయని వెల్లడించారు. ఇలా ఉన్న వ్యక్తులు మానసికంగా మరింత స్థిరంగా ఉంటారని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల స్టార్టప్ కు ఫైనాన్షియల్ గ్రోత్ చాలా ముఖ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. స్టార్ట్ ప్లు ప్రతిరోజు ప్రారంభమవుతాయని మరియు వాటిలో చాలావరకు అదే వేగంతో విఫలమవుతాయి అన్నారు. అయితే జనాభా పెరుగుదల కారణంగా ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ఒక ప్రధాన కారణంగా మారిందని తెలియజేశారు. జనాభా పెరుగుదలతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరగడం లేదని వివరించారు. అందువలన ప్రతి విద్యార్థి ప్రాజెక్టుల నిర్మాణానికి ఇప్పటినుండే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కోరారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్ తో పాటు ఆర్థికాభివృద్ధి కూడా ముఖ్యమని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కిట్స్ కళాశాల యాజమాన్యం ఇటువంటి ప్రతిభావంతమైన కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బాబు, డైరెక్టర్ డా.కె.హరిబాబు, ఏ.ఐ. ఎం.ఎల్ మరియు డేటా సైన్స్ విభాగాధిపతులు డా.జి.మురళి, డా.బి.భానుప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ప్రొఫెషనల్ సంస్థలతో అనుసంధానం కలిగి ఉండాలి : ఐఈటీఈ చైర్మన్ సూర్యప్రసాదరావు

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: సాంకేతిక** విద్యార్థులు చదువుతోపాటు ప్రొఫెషనల్ సంస్థలతో అనుసంధానం కలిగి ఉండడం వల్ల జాతీయస్థాయి సాంకేతిక వేదికలపై పాల్గొనే అవకాశాలు లభిస్తాయని ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ విజయవాడ కేంద్రం చైర్మన్ డాక్టర్ బి.సూర్య ప్రసాదరావు పేర్కొన్నారు.మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలో ఉన్న మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఇ టీఈ) విజయవాడ కేంద్రం ఆధ్వర్యంలో ఐఈటీఈ స్టూడెంట్స్ డే2026 కార్యక్రమం ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఐఈటీఈ కేంద్ర చైర్మన్ డా.బి. సూర్యప్రసాదరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ..ఐఈటీఈ స్టూడెంట్స్ ఫోరమ్ (ఐఎస్ఎఫ్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఐఈ టీఈ ద్వారా విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులతో పరిచయాలు పెంపొందించుకుని బలమైన సాంకేతిక నెట్‌వర్క్‌ను నిర్మించుకోవచ్చని చెప్పారు.మరో అతిథి ఐఈటీఈ విజయవాడ కేంద్ర గౌరవ కార్యదర్శి డా.షేక్ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఐఈటీఈ ఐఎస్ఎఫ్ కార్యకలాపాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సాంకేతిక ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, టెక్నికల్ క్విజ్‌లు, పేపర్ ప్రెజెంటేషన్లు వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని



సూచించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ ఐఈటీఈ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. టెక్నికల్ జర్నల్స్, కాన్ఫరెన్సులు, రీసెర్చ్ అవకాశాలు మరియు కెరీర్ మార్గదర్శకత వంటి అనేక వనరులు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థి దశలోనే ప్రొఫెషనల్ బాడీలతో అనుసంధానం కలిగి ఉంటే భవిష్యత్తులో ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలు మరింత విస్తరించుతాయన్నారు. అనంతరం 2024-25 విద్యా సంవత్సరంలో ఐఈటీఈ విజయవాడ కేంద్ర స్థాయిలో నిర్వహించిన సాంకేతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కళాశాలలకు బెస్ట్ ఐఎస్ఎఫ్ అవార్డు2026 పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకకు విజయవాడ ఐఈటీఈ కేంద్ర గౌరవ ఖాజాంచి డాక్టర్ కె.వరప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి మరియు ఐఈటీఈ ఐఎస్ఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.విజయ సారథి, వీఐటి ఏపీ యూనివర్సిటీ, వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల, వివిఐటి, తదితర విశ్వవిద్యాలయాలు, మరియు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విభాగాధిపతులు, ఐఈ టీఈ ఐఎస్ఎఫ్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 3,5 డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో జీసికేవియన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జయకేతనం"

**గుంటూరు విద్య ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసిన మూడవ మరియు ఐదవ సెమిస్టర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనపరిచినారని కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో కళాశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్య నారాయణ అధ్యక్షత వహించగా, బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభువు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో



సమర్థవంతమైన విద్యను అందించుట ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించగలిగినట్టు చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో గరిష్ట స్థాయిలో మార్కులు సాధించలేక పోతే, జీవితంలో రాణించలేమని అన్నారు. విద్యార్థులకు ఇంతకన్నా మెరుగైన విద్యను అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని, తద్వారా చదువుకున్న సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు ఇంతటి గొప్ప ఫలితాలు సాధించుటకు కారకులైన అధ్యాపకులను ప్రత్యేకించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎక్కువమంది విద్యార్థులు ప్రథమ మరియు ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణులు అవ్వడం అభినందించదగిన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, సుభద్ర, చంద్రశేఖర్, ఇందిర, కృష్ణ, హరిలాల్, జ్యోతి, రమాదేవి మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అవసరం

**తాడేపల్లి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** నేటి వేగవంతమైన ఆధునిక జీవనంలో ఒత్తిడి ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయలేని అంశంగా మారిందని,విద్య,ఉద్యోగం,పోటీ ప్రపంచం,



ఆర్థిక సమస్యలు,కుటుంబ బాధ్యతలు, సాంకేతికతపై అధికంగా ఆధారపడటం వంటి కారణాల వలన మానసిక ఒత్తిడి పెరుగుతుందని సెంథిని సిటీ హాస్పటల్ నిద్ర,అలర్జీ,శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శివ ప్రసాద్‌రెడ్డి కల్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.రామకుమార్ విద్యార్థులకు సూచించారు.మంగళవారం ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అనే అంశంపై సిఎస్ఐటి మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నిరంతర ఒత్తిడి మానవుని శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడిని గణనీయంగా తగ్గించవచ్చని,సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం పనికి విశ్రాంతికి సమతుల్యం పాటించడం కూడా ఎంతో ముఖ్యమని విభాగాధిపతి డాక్టర్ ఎ.వి.ప్రవీణ్ కృష్ణ పేర్కొన్నారు.మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియా,డిజిటల్ పరికరాల అధిక వినియోగం కూడా మానసిక ఒత్తిడికి ప్రధానకారణమవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రవీణ సూచించారు.కుటుంబ సభ్యులు,స్నేహితులతో సమయం గడపడం,అభిరుచులకు తగిన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రత్యామ్నాయ విభాగాధిపతి డాక్టర్ ఎం.భాస్కర్ తెలిపారు.ఆరోగ్యకరమైన,సంతోష భరితమైన జీవనశైలిని ప్రోత్సహించేందకు కృషి చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొ విసిలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డాక్టర్ హబీబుల్లా ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# బాలికలపై లైంగిక దాడులపై అవగాహన కల్పించిన సిస్టర్ విద్య

తాడేపల్లి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త : గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ సెంటర్ లో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు,బాల్య వివాహాలు,ప్రభుత్వ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ బాలికలపై జరిగే అఘాయిత్యాలు లైంగిక హింస,లైంగిక వేదింపులు, గృహహింస,మానవ అక్రమ రవాణా,నిర్బంధ వివాహాలు,డిజిటల్ వేదింపులు,ఆన్‌లైన్ వేధింపులు అనేక రూపాల్లో ఉంటాయని తెలిపారు.తాడేపల్లి మండలంలోని 10గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం,బాల్య వివాహాల నివారణ కోసం,బడి ఈడు పిల్లల



ఎవ్వరూ బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తుందన్నారు.నెలటూరి నాగమణి మాట్లాడుతూ సెల్‌పోన్ వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ వాటి అతివినియోగం బాలికల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని,పిల్లల అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా నేరమని,ఇలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసిన వెంటనే 1098 ఉచిత హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో ఏపిజె అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ కు చెందిన 58మంది పిల్లలు,గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు,పి.అనిల్,టి.లావణ్య,మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు దుష్ప్రచారాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య

## వైకాపా సమన్వయకర్త బలసాని

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దుష్ప్రచారాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణకుమార్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్దగల ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డు విషయం గురించి కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బలసాని మాట్లాడుతూ..తిరుమల తిరుపతి లడ్డు వివాదంపై సిబిఐ రిపోర్టు వెలువడిన నేపథ్యంలో అధికార కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, లడ్డు తయారీలో జంతువుల కొవ్వు కలవలేదని సిబిఐ స్పష్టంగా పేర్కొనడంతో ఈ మొత్తం విభాగం రాజకీయ దురుద్దేశంతోనే సృష్టించారని ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కావాలనే తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. దేశ చరిత్రలో దేవుడుని కూడా రాజకీయాలకు వాడుకున్న దుర్బుద్ధి చంద్రబాబుకే సొంతం అన్నారు. గతంలో విజయవాడలో సంభవించిన వరదల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే క్రమంలో కల్తీ నెయ్యి అనే అంశంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని గుర్తుచేశారు. సిట్ నివేదికలో కల్తీ జరగలేదని చెప్పిన వినకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జంతువుల కొవ్వు కలిపారని విష ప్రచారం చేసి, కలియుగ వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తంచేశారు. అయోధ్య రామాలయానికి కూడా జంతువుల కొవ్వు కలిసిన లడ్డు పంపారని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డిని హిందూ వ్యతిరేకంగా ముద్రవేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం వై. యస్.జగన్ మోహన్రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దుష్ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారని వివరించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, అతని ఇంటిని ధ్వంసం చేసిన విషయంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విద్యావంతుడై ఉండి ప్రత్యక్ష దాడులను ప్రేరేపించడం, ఆయన ప్రోద్బలంతోనే ఆరోజు అంబటి ఇంటిపై మరియు వారి కుటుంబ సభ్యులపై, వైసీపీ కార్యకర్తలపై దాడి చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి ఒక మహిళా అయ్యుండి స్వయానా తానే వెళ్లి అంబటి ఇంటిలోని మహిళలపై, వైసిపి కార్యకర్తలపై దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అని దీనిని మేము పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. ఒక ఎమ్మెల్యేగా గల్లా మాధవి కార్యకర్తలను సమన్వయం చేయాల్సింది పోయి, తానే దగ్గరుండి రాంబాబు ఇంటిపై దాడి చేయించడం మరపురాని విషయమని, భవిష్యత్తులో దీనికి ప్రతిఫలంగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంబటి రాంబాబు కుటుంబ సభ్యులపై జరిగిన దాడి అత్యంత బాధాకరమని, ఎవరు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇది చేతగాని దద్దమ్మలు చేసే పనని ధ్వజమెత్తారు. మేము తప్పు చేస్తే అడగండి, కానీ డైవర్షన్ పాలిటిక్స్ కోసం దాడులు చేస్తారా? ఈవీఎంలతో గెలిచి, దుర్మార్గాలు చేస్తున్నారని విరుసుకు పడ్డారు. తిరుమల లడ్డు కల్తీ వివాదంపై స్పందిస్తూ వెంకటేశ్వరస్వామి చంద్రబాబు నాయుడుకి కలలోకి వచ్చి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని చెప్పారా? వారి చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే దేవుడిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని నిలదీశారు.ఇంత జరుగుతున్న జిల్లాలోనే ఉంటూ అధికారులను కానీ, వారి ఎమ్మెల్యేలను కానీ కనీసం ఒక మాట కూడా అనకుండా, స్వయాన ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ మోనం పాటించడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పాలన చేయమని కూటమి ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో పోలీసులు జీరోకు పడిపోయారని, ఫోన్ చేసినా స్పందించడం లేదని, పోలీసులు దగ్గర ఉన్నప్పుడే దాడులు జరిగితే ఇక వారెందుకు?, వారుకూడా పసుపు చొక్కాలు వేసుకోవచ్చు కదా అని ఎద్దేవా చేశారు. అంబటి ఇంటిపై, వైసీపీ కార్యకర్తలపై భాయానక దాడులు జరిగితే హత్య కేసులు పెట్టకుండా నార్మల్ కేసులు పెట్టి పోలీసులు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కూటమి పాలనలో ప్రజలకు రక్షణ లేనందున రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. సిబిఐ నివేదికతో ఆత్మరక్షణలో పడ్డ కూటమి ప్రభుత్వం ఆ నిందను వైయస్ జగన్మోహన్ రెడ్డి పై వేసేందుకే ఫ్లెక్సీలు వేయించిందని ఆరోపించారు. వైసిపి నేతలు, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా, బెదిరించిన, దాడులకు పాల్పడిన వెనకడుగు వేయబోమని, మా అధినేత జగన్ మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హనుమంతు యాదవ్, ఉదయ్, రజనీకాంత్, అశోక్ యాదవ్, వల్లూరి సుధాకర్, కవిత, జ్యోతి, బైరెడ్డి, వెంకటప్పారెడ్డి, తదితర ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కల్తీనెయ్యి పై కూటమి ప్రభుత్వం చెప్పేవి అసత్యాలు: మాజీ ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):** తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలోని నెయ్యిలో కల్తీ జరగలేదని సాక్షాత్తు సుప్రీంకోర్టు నియమించిన సిట్ దర్యాప్తులో తేలినా కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తూ, పబ్బం గడుపుకోవాలని



చూస్తున్నారని,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని గంగానమ్మపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తిరుమల శ్రీవారి లడ్డుప్రసాదం నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పొరపాటున వ్యాఖ్యానించి ఉంటారని, వారు ఆరోపిస్తున్నట్లుగా 2024 జులై 6వ తేదీ రెండు ట్యాంకర్లు,జులై 12వ తేదీన రెండు ట్యాంకర్లు నెయ్యిని పరీక్షించి వెనక్కిపంపిన వైనం కూటమి ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, దీనికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నైతిక బాధ్యత వహించాలన్నారు.తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం అంటేనే కోట్లాది మంది హిందువులు పవిత్రమైనదిగా భావించేవారని,కూటమి ప్రభుత్వం చేసిన అసత్య ప్రచారం వలన కోట్లాదిమంది హిందుభక్తుల మనోభావాలను దెబ్బతీశారని,మహా అపచారానికి పాల్పడ్డారని,ఆ దేవదేవుడు సాక్షాత్ తిరుమల వెంకటేశ్వర స్వామి మీ పాపాలను గమనిస్తున్నాడని, మాజీ ఎమ్మెల్యే శివకుమార్ హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం తెనాలి పర్యటనలో,స్థానిక శాసనసభ్యులు రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ,తిరుమల లడ్డు ప్రసాదం నెయ్యిలో కల్తీ జరిగిందని, ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూ ఈ విషయంలో హిందూధార్మికసంస్థలు, మఠాధిపతులు, పీఠాధిపతులు సమావేశం నిర్వహించి,కల్తీనెయ్యి వ్యవహారాన్ని ఖండించాలని, సూచించడం చాలా విచిత్రంగా ఉందని, ఇప్పటివరకు లేని హిందూ ధార్మికసంస్థలు, మఠాధిపతులు అంశాన్ని కొత్తగా తెరపైకి తీసుకువచ్చి వివాదాన్ని మరింత జటిలం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు గాని కెమికల్స్ గాని లేవని సిట్ దర్యాప్తు సంస్థ పేర్కొన్న సందర్భంగా,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,భక్తులకు,ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శివకుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాడి బోయిన రాధిక,వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు,మాజీ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు,పలువురు కౌన్సిలర్లు,వైసీపీ పార్టీ నాయకులు,మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వ తీరు

## వైకాపా సమన్వయకర్త వేమారెడ్డి

**మంగళగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాల్లోని హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వ తీరు కనిపిస్తుందని మంగళగిరి వైసీపీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి లడ్డు వివాదంపై మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు, మాజీ అప్కో చైర్మన్ చిల్లపల్లి లతో కలిసి తో కలసి మంగళవారం మంగళగిరి బైపాస్ లోని నియోజవర్గ వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ సిట్, సిబిఐ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వాన్ని ఒకటే వేడుకుంటున్నా... రాజకీయాలకోసం దేవుడుని అడ్డంపెట్టి రాజకీయాలు చేయొద్దు ప్రపంచంలోని హిందువులా మనోభావాలు గాయపరిచే విధంగా మీరు ఇలా చేయడం కరెక్ట్ కాదన్నారు..రోజుకు ఒకథ కహాని చెప్పటం ఈ కూటమి ప్రభుత్వానికి



అలవాటైపోయింది.మీ కూటమి ప్రభుత్వంపై ఎవరు మాట్లాడకూడదు మాట్లాడితే వాళ్లపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారనీ, విద్యార్థులకు ఫీజులు కట్టాలి ప్రభుత్వం అని అడిగితే వాటిని మర్చిపోవటానికి వేరొక స్టోరీ క్రియేట్ చేస్తూ వస్తున్నారని విమర్శించారు.ఈ కూటమి ప్రభుత్వం మీరు ఏది చెబుతున్నా ప్రజలు వింటున్నారని అనుకోవద్దు ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేయవద్దున్నారు. కూటమి ప్రభుత్వ ఆరోపణలు అన్ని అసత్యాలు అని సిబిఐ, సిట్ నివేద కూడా ఇచ్చింది.తిరుమల లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది.హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడవద్దని సుప్రీంకోర్టు కూడా చెప్పిందన్నారు. ఎమ్మెల్సీ హనుమంతరావు మాట్లాడుతూ.లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతువు కలవలేదని సిట్, సిబిఐ నివేదిక ఇచ్చారు .ఈ కూటమి ప్రభుత్వం కావాలని హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు.రాజకీయాలు కోసం దేవుడు అడ్డ పెట్టుకోవడం కరెక్ట్ కాదు .ప్రజలకి ఇవ్వాల్సిన పథకాలను తప్పుదారి పట్టించే విధంగా ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్తాం అన్నారు. ఈ మీడియా సమావేశంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణు గోపాలస్వామి రెడ్డి, మంగళగిరి రూరల్ అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని ప్రతి ఒక్కరైతు రబీ సీజన్‌లో పంట నమోదు చేయించుకోవాలి

**కాకుమాను పిబ్రవరి 10,(ప్రభాతవార్త :** మండలంలోని ఉన్న ప్రతి ఒక్క రైతు రబీ2025 సీజన్ లో వేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి అన్నారు. కాకుమను మండల పరిధిలోని మంగళవారం



బోడిపాలెం, కోతి వాని పాలెం, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులందరూ తప్పనిసరిగా తాము వేసిన పంటలను రైతులను ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా ఈక్రాప్ బుకింగ్ చేపించుకోవాల్సిందిగా తెలియజేసినారు.ఈ క్రాప్ కు ఆఖరి తేదీ ఫిబ్రవరి 20 తేదీ లోపు చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.రబీ సీజన్లో మినుము, పెసర, పూత లో పురుగుకి క్లోరిపై పాస్ 2.5 మిల్లీమీటర్ లేక ఎసి ఫే ట్ వన్ గ్రామ్ 1 లీటర్ కలిపి స్ప్రే చేసుకోవాలిలో తెలియజేసినారు. కాబట్టి అందరు కూడా తప్పనిసరిగా పంట నమోదును ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా చేయించుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

# ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్స్ సభ్యునిగా డాక్టర్ నందకిషోర్ ఎన్నిక

**గుంటూరు వెస్ట్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పాలకవర్గం సభ్యులకు సోమవారం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎన్నికలలో గుంటూరు ఐఎంఏ శాఖకు చెందిన డాక్టర్ జి .నందకిషోర్ సభ్యునిగా ఎన్నికయ్యారు. 13 మంది సభ్యుల ఎంపికకు మొత్తం 84 మంది వైద్యులు పోటీపడ్డారు. ఆన్ లైన్ లో ఎన్నికలు జరగగా అత్యధిక ఓట్లు సాధించి ఎన్నికైన 13 మందిలో డాక్టర్ నందకిషోర్ ఒకరు . 30 వేల మందికి పైగా వైద్యులు ఈ ఎన్నికల లో పాల్గొన్నారు. గతంలో డాక్టర్ నందకిషోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ కార్య దర్శిగా, అధ్యక్షునిగా పనిచేశారు .ఈ సందర్భంగా డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ సభ్యునిగా వైద్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. డాక్టర్ నందకిషోర్ ఎన్నిక పట్ల ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ .కిషోర్ ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్,కార్యదర్శి డాక్టర్ బి. సాయి కృష్ణ, స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ డి. అమర్, పలువురుసీనియర్ వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల కు రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర బాబు రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరించారు.

# హిందూ కళాశాలకు లక్ష రూపాయలు విరాళం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** హిందూ కళాశాల అర్థశాస్త్ర విభాగానికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ఆ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్ చెక్కు రూపంలో అందించారు. ఆయన ఈ విరాళాన్ని కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తికి అందజేశారు. .ప్రతి సంవత్సరం ఒకరోజు ఆచార్య జి. రాఘవరెడ్డి పేరున స్మారక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేస్తారు. కార్యక్రమంలో ఏ సి ఐ క్యు కోఆర్డినేటర్ డాక్టర్ పి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.90కోట్ల ఉపాధి నిధులు మంజూరు

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నూరుశాతం ఉపాధిహామీ పథకం నిధులు రూ.1.90కోట్లు మంజూరుకు ప్రభుత్వం నుండి అనుమతి లభించిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూరుశాతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో రూ.1.90కోట్లు అంచనా వ్యయంతో 11సీసీ రోడ్ల నిర్మాణానికి అనుమతి మంజూరైనట్లు చెప్పారు. పెదకాకాని మండలంలో ఐదు పనులకు రూ.95లక్షలు, కొప్పురావూరు గ్రామంలోని 6,11వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు, తక్కెళ్ళపాడు గ్రామంలో స్లాబ్ నిర్మాణానికి, సైడ్ కాలువల నిర్మాణానికి రూ.20లక్షలు, ఉప్పలపాడులోఆర్అండ్‌బి రోడ్డు నుండి పుచ్చకాయలపాడు డొంక వరకు రోడ్డు మెటలింగ్‌కు రూ.25లక్షలు, వెనగండ్ల గ్రామంలోని సుందరయ్య కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు, పెదకాకాని గ్రామం బ్రహ్మారాంబపురం కాలనీ మెయిన్ రోడ్డు నుంచి హెచ్‌టి కాలనీ వరకు మిగిలిన సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు, చేబ్రోలు మండలంలో నారాకోడూరు గ్రామంలోని యాదవపాలెం దేవర దేవాలయం నుండి పొలిమేర డొంక వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20లక్షలు, శ్రీరంగపురం గ్రామం ఎస్సీ కాలనీ నుండి కొమ్మమూరు కాలువ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు, వడ్లమూడి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25లక్షలు, పొన్నూరు మండలంలో మన్నవ గ్రామం ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి కాలనీ కమ్యూనిటీ సైట్ నుండి ప్లాట్ నెం.127వకు సీసీ రోడ్డ నిర్మాణానికి రూ.20లక్షలు, మాచవరం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, ములుకుదురు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ పనులను ప్రతిపాదించినట్లుగా ఎమ్మెల్యే నరేంద్ర తెలిపారు.



# జొన్న,మొక్కజొన్నలో కలుపు నివారణ పై శ్రద్ధ వహించాలి

## -మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** జొన్న, మొక్కజొన్న పైరులో కత్తెర పురుగుతోపాటు కలుపు కూడా కనిపిస్తుందని, వీటి నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు




రైతులకు సూచించారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయెట్ 100గ్రాములు, కొరజాన్ 80ఎంఎల్ ఎకరానికి పిచికారి చేయాలన్నారు.రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతులు పండించిన పంటలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ విధానం ద్వారా వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ పొందేందుకు అర్హులవుతారన్నారు. కిసాన్ డ్రోన్ల ద్వారా మొక్కజొన్న, జొన్న పంటలలో పురుగు మందుల పిచికారి కోసం ఏపిఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకొని తద్వారా డ్రోన్ సేవలను పొందవచ్చని చెప్పారు. మన మండలంలో వడ్డిముక్కల, బ్రాహ్మణకోడూరు, సీతారామపురం,మాచవరం గ్రామాల్లో డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి ఇనగంటి శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.వాసవి, సీహెచ్ రూప, జాన్, ఎంపిఈఓ సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# జాతీయలోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి : ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** వచ్చే నెల 14వ తేదీన జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి పోలీసు అధికారి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి కోరారు. స్థానిక సివిల్ కోర్టులో వివిధశాఖల పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవలసినదిగా సూచించారు. పోలీసు అధికారులు వారి వారి పరిధిలో ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం, వారిలో అవగాహన కల్పించడం వంటివి చేయాలన్నారు. రాజీ పడేందుకు అవకాశం ఉన్న కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి అదాలత్ నాటికి వారిని సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్



ప్రాసిక్యూటర్ పి.లక్ష్మి, పట్టణ ఎస్సై ఎ.లక్ష్మీ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై జి.శివరామప్రసాద్, కాకుమాను ఎస్సై పి.ఏక్‌నాథ్, పొన్నూరు రూరల్ హెడ్ కానిస్టేబుల్ వి.నరేష్, కోర్టు కానిస్టేబుల్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## -ఏఐటియుసి అధ్యక్షుడు ఆరేటి రామారావు

పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త: కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి




రామారావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాల రద్దు గతంలో పోరాడి సాధించుకున్న 40అనుకూల చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకం మహాత్మాగాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. పని దినాలను తగ్గించకుండా,ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయాలన్నారు. సమానవేతనం పర్మినెంట్ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. మునిసిపల్ ఆర్టీసి, రెవెన్యూ శాఖల్లో ఏళ్ళ తరబడి అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. రైతు వ్యతిరేక విధానాలు కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ కార్మికులందరూ ఐకమత్యంతో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్, రాడ్‌బెడింగ్, కార్పెంటర్స్, ప్లంబింగ్ వంటి వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు.

# 15న రాక్షసుల ధర్మ ప్రవచనాలు ఉపన్యాసం

## -బ్రాహ్మణ మహాసభ నాయకులు

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ప్రతి మాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ-పొన్నూరు వారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 6.30గంటలకు రాక్షసుల ధర్మప్రవచనాలు అనే అంశంపై ఉపన్యాసం కార్యక్రమం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి



ఎఆర్‌కెఎస్టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధరతిలక్ తెలిపారు. స్థానిక బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రీ మందిరము-శంకర మఠంలో జరుగుతుందన్నారు. ప్రవచన శిరోమణి, దైవజ్ఞ రత్న, శారదాతిలక బిరుదాంకితులైన పిటిజివి రంగాచార్యులు ఉపన్యసిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు, భాషాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొలను మంగనాథరావు పాల్గొంటారని తెలిపారు.

# సమ్మెలో పాల్గొనేందుకు పంచాయతీ కార్మికులు సిద్ధం

**కొల్లిపర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్లు రద్దు చేయాలని పంచాయతీ కార్మికులకు టెండర్



విధానం రద్దు చేసి పర్మినెంట్ కార్మికులుగా ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ ఈ నెల 12వ తేదీ నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పంచాయతీ కార్మికులు పాల్గొంటారని మంగళవారం కొల్లిపర పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి కె.లీలకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి మల్లోలు రమేష్,ఊళ్ళపల్లి రామయ్య,కొల్లిపర కోటయ్య,మల్లేశ్వరి,చాటగడ్డ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నూరుశాతం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మునిసిపల్



కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. పట్టణంలోని 19వ వార్డు, శాంతినగర్‌లో జరుగుతున్న కాలువల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. డ్రెయిన్ల నిర్మాణం పక్కా నాణ్యతతో ఉండాలన్నారు. ప్రజలు కూడా చెత్తా చెదారాలను రోడ్లపైన, కాలువల్లో వేయకూడదని సూచించారు. మురుగునీరు సక్రమంగా పారుదల అయే ్యందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఇంకా తదితర వార్డుల్లో పర్యటించి పనులను పరిశీలించారు. ఆయా వార్డుల్లోని ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కమిషనర్ వెంట డిఇ వెంకయ్య చౌదరి తదితరులున్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** పొన్నూరు టౌన్ సెక్షన్ పరిధిలో రెండు 11కెవి ఫీడర్ల ప్రాంతంలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ఏ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడం, కిందకు జారిన వైర్లను సరిచేయడం వంటివి చేపట్టనున్నట్లు చెప్పారు. సాంబశివనగర్ కాలనీ, తెలగపాలెం, విద్యానగర్, ఎరుకలవాడ, మార్కెట్ వీధి, మొల్లా వారి వీధి తదితర ప్రాంతాలతోపాటు తుకారాం రైస్‌మిల్‌రోడ్డు, పుట్టయ్య రైస్ మిల్‌వీధి, షరాప్‌బజారు, ఎస్పీపీపీ రోడ్డు, డప్పేట, ఐలాండ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ పరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని వెంకటేశ్వరరావు కోరారు.

